నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 19, జూన్ 2024 16 పేజీలు




# నేడు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ పర్యటన

- ఐటిఐ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేయనున్న మంత్రి



16లో...

# స్కూలా.. జైలా..?



- ఫీజుల ఘనం ... నియంత్రణ శూన్యం
- అధిక ఫీజులతో తల్లిదండ్రులను పీల్చిపిప్పిచేస్తున్న ప్రైవేటు స్కూల్
- ప్రైవేటు స్కూల్ చదువు సురక్షితమేనా..?
- కనిపించని ప్లే గ్రౌండ్స్
- పట్టించుకోని అధికారులు

- పార్కింగ్ లేకపోవడంతో స్థానికులకు ట్రాఫిక్ తిప్పలు
- నరకయాతన పడుతున్న ప్రజలు

తిరుమలగిరి, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని విద్యాసంస్థల్లో చాలీచాలని గదుల్లో వెంటిలేషన్ కూడా సరిగ్గా లేక ఎప్పుడు లైట్ల వెలుతూరు మధ్య చదువులు చెబుతూ పిల్లలకు మానసిక ఉల్లాసం లేకుండా చేస్తూ విద్యాబోధనను అందిస్తూ విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి లోనయ్యేలా చేస్తున్నారు. పట్టించుకోవాల్సిన విద్యాశాఖ అధికారులందరూ అమ్యామ్యాలకు అలవాటు పడి అటు వైపు చూసిన దాఖలాలు లేవు. తల్లిదండ్రులు తమ పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించే నిమిత్తం, ముక్కుపచ్చలారని వయస్సులోనే ప్రైవేటు పాఠశాలల్లో చేరిన తమ పిల్లలు 2 ఇంగ్లీష్ మాటలు, చెబుతూంటే మురిసిపోతే వేలు, లక్షల రూపాయలు ఫీజులు కడుతూ తమ జీవితాలను గడుపుతున్నారు. బాల్యం నుంచే మార్కులు, గ్రేడులే లక్ష్యంగా జీవిత ప్రయాణం కొనసాగుతోంది. చేరిన విద్యార్థులను, చేర్పించిన తల్లితండ్రులకు యాజమాన్యం చుక్కలు చూపిస్తున్నట్లు ఆరోపణలు సైతం ఉన్నాయి. సాయంత్రం అయితే పార్కింగ్ సౌకర్యంలేకపోవడంతో పిల్లలు రోడ్డుపై పడికావులు కాస్తూ ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు బిక్కుబిక్కుమంటూ ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

2లో...




## ప్రైవేటు బడుల బస్సులు భద్రమేనా ?

- ఫిట్‌నెస్‌లో ఏజెంట్లు అంతా తామైయ్యి వ్యవహారం
- ఇప్పటి వరకు ఫిట్‌నెస్ అయినవి 463
- ఫిట్‌నెస్ కావాల్సినవి 452
- బస్సుల ఫిట్‌నెస్‌పై నిర్లక్ష్యం !
- ఫిట్‌నెస్ లేకుంటే సీజ్
- జిల్లా రవాణా శాఖ అధికారిణి లావణ్య

2లో...

## ప్రజా పాలన వెబ్‌సైట్‌లో
# గల్లంతవుతున్న వివరాలు

- తీరని సాంకేతిక సమస్యలు
- లబోదిబోమంటున్న లబ్ధిదారులు
- కొందరికే పరిమితమైన జీరో బిల్లులు
- ధరఖాస్తుల స్వీకరణకే పరిమితం అవుతున్న హెల్ప్‌డెస్క్‌లు
- ఎడిట్ ఆప్షన్‌లో స్పష్టతనివ్వని అధికారులు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం





గుండాల, ప్రభాతవార్త : అధికారులు చేసిన తప్పిదాలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొంతమందికే పరిమితం అవుతున్నాయి. కాగా డాటా ఎంట్రీ సమయంలో కంప్యూటర్ల ఆపరేటర్లు చేసిన తప్పులకు అనేకమంది లబ్ధిదారులు నేడు బలవుతున్నారు. తప్పుడు గణాంకాలు నమోదు చేయడంలో అనేకమంది ఆరు గ్యారెంటీల స్కీంలో ప్రయోజనం పొందలేకపోతున్నారు. కొంతమంది ఆరు గ్యారెంటీ స్కీంలో ధరఖాస్తులు చేసుకున్న సదరు వివరాలను ప్రజా పాలన వెబ్‌సైట్‌లో పొందుపరచలేదు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, గ్యాస్‌బుక్ నెంబర్, విద్యుత్ సర్వీస్ నెంబర్‌లను నమోదు చేయడంలో కంప్యూటర్ ఆపరేటర్లు చేసిన తప్పిదాలకు కొంతమంది లబ్ధిదారులు ప్రభుత్వం కల్పించే గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ రాయితిని పొందలేకపోతున్నారు. 2వ పేజీలో...



# పెరిగిన ప్రయాణికుల సంఖ్య

ప్రభాతవార్త, సూర్యాపేట: రోజురోజుకు ప్రయాణికుల సంఖ్య పెరుగుతుంది. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రయాణాలు చేయక తప్పడం లేదు. అవసరాలు పెరుగుతున్నప్పటికీ సరిపడా బస్సులు మాత్రం లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పల్లె వెలుగు బస్సుల సంఖ్య తగ్గింది. పట్టణ ప్రాంతాల్లో మాత్రమే ఎక్కువ సంఖ్యలో బస్సులు తిరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్టీసీకి సరిపడా ఆదాయం రావడం లేదని, పెద్దగా బస్సులు నడపటం లేదు. గ్రామాలకు నడపాల్సిన బస్సులను సైతం పట్టణాలకే పరిమితమయ్యాయి. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సదుపాయం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన నేపథ్యంలో బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరిగింది. పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులు ప్రయాణికులతో నిత్యం కిక్కిరిసిపోతున్నాయి. ఎంత దూరమైనా ప్రయాణించక తప్పడం లేదు. ఈ క్రమంలో ఫుట్ బోర్డుపై కూడా ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి.

- ప్రాణాంతకమైన ఫుట్ బోర్డు ప్రయాణం
- బస్సుల సంఖ్య పెంపుకు డిమాండ్
- తప్పని నిలబడి ప్రయాణం




2లో..

# పెరిగిన ప్రయాణికుల సంఖ్య

మొదటి పేజీ తరువాయి

ఎంత మాత్రం అప్రమత్తంగా ఫుట్ బోర్డుపై ప్రయాణిస్తే ప్రమాదాలకు గురికావాల్సి వస్తుంది. ఇటీవల కాలంలో పలుచోట్ల ప్రయాణికులు ప్రమాదాలకు గురైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటి నుంచి బస్సుల సంఖ్యను, ట్రిప్పుల సంఖ్యను పెంచాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. పలు పార్టీల ప్రతినిధులు కూడా కోరుతున్నారు. ప్రభుత్వం మాత్రం ఆశించిన రీతిలో స్పందించకపోవడంతో బస్సుల్లో ప్రయాణము ఇబ్బందిగానే మారింది. ఏ బస్సులో చూసిన ఎక్కువ శాతం మహిళలు ప్రయాణిస్తున్న పరిస్థితులు ఉన్నాయి. బస్సుల్లో చోటు చేసుకుంటున్న రద్దీ కారణంగా ప్రయాణికులకు, కండక్టర్లకు మధ్య వాదోపవాదాలు కూడా జరుగుతున్నాయి. రోజురోజుకు ఇబస్సుల్లో రద్దీ పెరుగుతుండడంతో ప్రయాణం ఇబ్బందిగా మారి కొందరు ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఫుట్ బోర్డు ప్రయాణము తగ్గాలంటే బస్సులు, ట్రిప్పుల సంఖ్య పెంచాలని పలువురు ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7 ఆర్టీసీ బస్సు డిపో ఉన్నాయి. దేవరకొండ బస్సు డిపోలో 105 బస్సులు, సూర్యాపేట డిపోలో 112, కోదాడ డిపోలో 84, యాదగిరిగుట్ట డిపోలో 103 బస్సులు, మిర్యాలగూడ డిపోలో 104, నార్కెట్ పల్లి డిపోలో 13, నల్లగొండ డిపోలో 122 ఆర్టీసీ బస్సులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. వీటిల్లో పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ తదితర బస్సులు ఉన్నాయి. ఒక్కొక్క బస్సులో 45 నుంచి 50 సీట్లు కేటాయించారు. కెపాసిటీకి మించి ప్రయాణికులు బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. తొందరగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఉద్దేశంతో నిలబడి అవసరమైతే ఫుట్ బోర్డుపై ప్రయాణం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. బస్సుల డ్రైవర్లు సైతం ఫుట్ బోర్డుపై నిలబడవద్దని హెచ్చరిస్తున్నప్పటికీ ప్రయాణికులు మాత్రం పెడచెవిన పెడుతున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు అందుకు డ్రైవర్లే బాధ్యత వహించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రయాణికుల సంఖ్య పెరగడంతో ఆర్టీసీ అధికారులు ప్రయాణ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నియమ నిబంధనలు పాటించాలని ప్రయాణికులకు సూచనలు సలహాలు ఇస్తున్నారు. అయినప్పటికీ తప్పని పరిస్థితుల్లో నిలబడి అవసరమైతే ఫుట్ బోర్డుపై ప్రయాణించక తప్పడం లేదు. మహిళలు కూడా బస్సుల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించడం లేదు. ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఉద్దేశంతో బస్సుల్లోనే ప్రయాణిస్తుండడంతో రద్దీ రోజురోజుకు పెరుగుతుంది. గ్రామాలకు సైతం బస్సులు నడపాలని కొద్ది రోజులుగా ప్రయాణికులు ఆయా డిపోల అధికారులను కోరుతున్నారు. ఆదాయం లేని కారణంగా పల్లె వెలుగు బస్సులను గ్రామాలకు నడపడం లేదు. ఏది ఏమైనాప్పటికీ ప్రభుత్వము పెరుగుతున్న ప్రజల అవసరాలను గుర్తించి బస్సులు, ట్రిప్పుల సంఖ్య పెంచి ఫుట్ బోర్డు ప్రయాణాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# స్కూలా జైలా ?

మొదటి పేజీ తరువాయి

రోజు సాయంత్రం స్కూలన విడిచిపెట్టే వేళలో గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవ్వడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఉంటారు. ఫీజుల విషయంలో ముక్కు పిండి వసూలు చేస్తూ, ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్న ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లేకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సర్కారు నిబంధనలు లెక్క చేయకుండా, ఇష్టారాజ్యంగానడుస్తున్న పాఠశాలలపై అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం శోచనీయం. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు యద్ధేశ్చగా ఫీజుల దందా కొనసాగుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. నిబంధనలను అతిక్రమిస్తున్నా తమకేమి పట్టనట్లుగా విద్యాశాఖ అధికారులు ఉంటున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన పాఠ్యపుస్తకాలను కాకుండా వారు రూపొందించిన పాఠ్యపుస్తకాల ద్వారా బోధన చేస్తున్నారు. వాటిని తమ పాఠశాలల్లోనే కొనాలని చెప్పి ఫీజులకు, పుస్తకాలకు లింకు పెడుతున్నారు. మరికొన్ని చోట్ల నోట్ పుస్తకాలు, యూనిఫాం, తమ వద్దే కొనాలని ఆదేశిస్తూ చివరకు ఫీజు కట్టడం తప్పనిసరి ఒత్తిడికి గురిచేస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకుని ఫీజుల నియంత్రణ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశిస్తున్నారు. అసలు ఈ విద్యాసంస్థలో విద్యాహక్కు చట్టం అమలు జరగడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. బహుళ అంతస్తు భవనం కావడంతో ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని, కానీ ఇక్కడ అటువంటి ఏర్పాట్లు మచ్చుకైనా కనిపించవు. ప్రభుత్వ మార్గదర్శకాలతో ఈ పాఠశాలకు సంబంధంలేదు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లఘించిన, అక్రమాలకు పాల్పడినా, విద్యార్థుల నుంచి బలవంతు ఫీజులు వసూలు చేసినా తమపై చర్యలు తీసుకునే దమ్ము ఎవరికి ఉందంటూ వారే ఆ పాఠశాల కరస్పాండెంట్ స్వయంగా సవాల్ విసురుతున్నారు. మామూళ్ళకు అలవాటు పడిన విద్యాశాఖ అధికారులు ఆ కళాశాల అక్రమాలపై కన్నెత్తి చూడడం లేదు. అసలు పాఠశాలకు తిరుమలగిరి మండలంలో ఎన్ని క్యాంపస్‌లు నడపడానికి అనుమతి ఇచ్చిందో ఇప్పటి వరకు ఏ అధికారి స్పష్టత ఇవ్వకపోవడం ఇక్కడ గమనార్హం. అసలు ఆ పాఠశాలకు ఆటస్థలం ఎక్కడ ఉందో కూడా అధికారులు గమనించారో లేదో అన్నది అనుమానమే. అరకొరగా ఉండే అధ్యాపక సిబ్బందికి అతి తక్కువ వేతనాలిస్తూ, ఎక్కువ జీతం కావాలంటే విద్యార్థులను జాయిన్ చేయించాలటూ మానసిక ఒత్తిడికి గురిచేస్తూ అమానవీయంగా వ్యవహరిస్తున్నారు.

## నిర్వహణ వారి ఇష్టారాజ్యం

ఫీజులపై ఖచ్చితమైన చట్టం లేకపోవడం ఆ పాఠశాల పాలిట వరంగా మారింది. భారీ ఎత్తున ప్రచారంతో విద్యార్థులను ఆకర్షిస్తుండడంతో పేద, మధ్యతరగతి తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తుపై ఆశతో అనేక కష్టాలు పడుతూ ఆ స్కూల్‌లో చేర్పిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఫీజుల దోపిడి చేస్తున్న కూడా ఈ పాఠశాల గురించి అధికారలు అసలు పట్టించుకోవడం లేదు. పాఠశాల తరగతి గదులు జైళ్ళను తలపిస్తున్నాయి. ఉదయం రూంలోకి వెళ్ళిన విద్యార్థి సాయంత్ర వరకు బయటకు వచ్చేది లేదు. కొన్ని గంటల పాటు కదలకుండా, మెదలకుండా రూంలో కూర్చోబెట్టి యంత్రంలా వారిని రద్దుతుండడంతో వారు మానసికంగా, శారీరకమైన రుగ్మతలకు గురవుతున్నారు. ఎవరైనా పిల్లలు ఇబ్బందిగా ఉందని మొరపెట్టుకున్నా విడిచిపెట్టరు సరికదా అటువంటి విద్యార్థులపై తమ శాడిజమంతా ప్రదర్శిస్తారు. శారీరకంగా కూడా హింసిస్తున్న సంఘటనలు గతంలో ఎన్నో వెలుగు చూశాయి. అయినా అలాంటి పాఠశాలపై విద్యాశాఖ అధికారులు ఇప్పటి వరకు ఏ చర్య కూడా తీసుకోలేదని ఇక్కడ ప్రైవేటు స్కూళ్ళపై కొరడా ఝులిపించాలని స్థానిక మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రైవేటు బడుల బస్సులు భద్రమేనా ?



ఫిట్‌నెస్‌లో ఏజెంట్లు అంతా తామైయ్యి వ్యవహారం

ఇప్పటి వరకు ఫిట్‌నెస్ అయినవి 463

ఫిట్‌నెస్ కావాల్సినవి 452

బస్సుల ఫిట్‌నెస్‌పై నిర్లక్ష్యం !

ఫిట్‌నెస్ లేకుంటే సీజ్

జిల్లా రవాణా శాఖ అధికారిణి లావణ్య

**నల్గొండ అర్బన్, ప్రభాతవార్త :** ఈ నెల 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం అయిన వేళ ప్రైవేటు బడి బస్సులు భద్రమేనా ? అనే ప్రశ్న తలెత్తుతోంది. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ప్రకటనలు చేస్తూ తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయి. విద్యార్థులను గ్రామాల నుంచి పిల్లలను పట్టణంలోని పాఠశాలలకు తీసుకొచ్చేందుకు బస్సులు ఏర్పాటు చేస్తున్నాయి. విద్యార్థులను రవాణా చేసినందుకు రవాణా చార్జీలను కూడా వసూలు చేస్తున్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలు. రవాణా శాఖ నిబంధనలు పాటించకుండా బస్సులను నడిపిస్తున్నారే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో పలుమార్లు విద్యాసంస్థలకు చెందిన బస్సులు ప్రమాదాలకు గురైన ఘటనలు కోకొళ్ళలుగా ఉన్నాయి. బస్సు సీట్లకు మించి విద్యార్థులను ఎక్కువగా చేరవేస్తున్నాయి. అయితే బస్సుల ఫిట్‌నెస్‌ను డ్రైవర్ కండీషన్‌ను పట్టించుకోవడం లేదు. ఇలాంటి బస్సులపై దృష్టి సారించి పిల్లలకు ఎలాంటి ఆపద ఏర్పడకూడదని ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఫిట్‌నెస్‌కు సంబంధించిన పరీక్షలు చేయాలని నిర్ణయించింది. అందుకు గాను ప్రతి సంవత్సరం బస్సులకు అందించే ఫిట్‌నెస్ సర్టిఫికేట్స్ స్కూల్ ప్రారంభానికి ముందే ముగిసేటట్లుగా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ప్రతీ సంవత్సరం అధికారులు బస్సులు ఎంత మేర ఫిట్‌నెస్ ఉన్నాయనే దానిపై తనిఖీలు చేస్తూ విద్యాసంస్థల పునఃప్రారంభం వరకు సర్టిఫికేట్లను జారీ చేస్తుంటారు. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ఫిట్‌నెస్ చర్యల్లో భాగంగా విద్యాసంస్థల బస్సుల ఫిట్‌నెస్ చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. అయినప్పటికి జిల్లాలోని పలు విద్యాసంస్థలకు చెందిన బస్సులు మాత్రమే ఫిట్‌నెస్ చేయించుకోవడానికి ముందుకు రావడం లేదు. పాఠశాలలు ప్రారంభం అయిన ఐదు రోజులు గడుస్తున్నా తల్లిదండ్రులను ఆకట్టుకునేందుకు పాఠశాల భవనాలకు రంగులు వేస్తూ అడ్మిషన్ల పెంచుకునేందుకు ప్రైవేటు, కార్పొరేట్ యాజమాన్యాలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. కానీ విద్యార్థులను తలరించే వాహనాల ఫిట్‌నెస్‌పై మాత్రం దృష్టి పెట్టడం లేదు. మరోవైపు కొన్న విద్యాసంస్థల యాజమాన్యాలను ఫిట్‌నెస్ పరీక్ష పాస్ కావడానికి వాహనాలకు తాత్కాలికంగా మరమ్మత్తు నిర్వహించి మమ అనిపించే ప్రయత్నాలు చేస్తున్నాయి. గతేడాది ఫిట్‌నెస్ పరీక్షలను నిర్వహించాల్సి ఉన్నా ఫిట్‌నెస్ ప్రక్రియ అంతంత మాత్రంగానే ఉన్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గడువు ముగిసినా విద్యాసంస్థల బస్సులు యథేశ్చగా తిరుగుతున్నాయని అధికారులు మాత్రం స్పందించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ సారైనా యాజమాన్యాలు పాఠాలు నేర్చుకుంటాయా ... ధనార్జనే ధ్యేయంగా అర్హతలేని బస్సులకు మెరుగులు దిద్ది దర్జాగా తిప్పుతారా అన్న సందేహాలు విద్యార్థి సంఘ నాయకులు నుంచి వ్యక్తం అవుతున్నాయి. ఫిట్‌నెస్ పరీక్షలపై నిర్లక్ష్యం బడి బస్సు ఫిట్‌నెస్ అర్హత సాధించాలంటే అనేక నిబంధనలు ఉన్నాయి. కానీ పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలకు నీళ్ళు వదలులుతున్నారన్న ఆరోపణలు న్నాయి.

**జిల్లాలో మొత్తం 915 బస్సులు ...**

**ఇప్పటి వరకు ఫిట్‌నెస్ అయినవి 463**

**ఫిట్‌నెస్ కావాల్సినవి 452**

పాత బస్సులకు కొత్త రంగుల దిద్ది బస్సులను నడిపిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. రవాణా శాఖ నిర్దేశించిన ప్రమాణాలను యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని విమర్శలు లేకపోలేదు. జిల్లాలో రవాణా శాఖ అధికారిక లెక్కల ప్రకారం 915 బడి బస్సులకు పైగా ఉండగా ... ఇప్పటికే ఇప్పటివరకు 463 బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఇంకా 452 బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు చేయాల్సి ఉంది. అందులో జిల్లా కేంద్రానికి చుట్టుపక్కల ఉన్న మండలాల్లోనే ఎక్కువగా పాఠశాలలు ఉండడం ఫిట్‌నెస్ పరీక్షలు చేయించకుండా గడువు చివరి వరకు వేచి ఉంచి హడావుడిగా ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాలని చూస్తున్నట్లు సమాచారం.

**ఏజెంట్లు అంతా తామే మై ...**

అందుకు ఉదాహరణనే ఆర్‌టీఏ కార్యాలయంలో నమోదైన ఫిట్‌నెస్ బస్సుల సంఖ్య వివరాలు ఏటా పాఠశాల పునఃప్రారంభం నాటికి ఫిట్‌నెస్ కోసం బస్సులను రవాణా శాఖ కార్యాలయానికి తీసుకెళ్తున్నా విద్యాసంస్థల నిర్వహకులు వారికి సంబంధించిన ఏజెంట్ల ద్వారానే ప్రైవేటు బడి బస్సులను ఫిట్‌నెస్‌కు తీసుకెళ్తున్నారని విమర్శలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం ఉంటేనే ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు అందిస్తామని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రమాణాలపై అనుమానాలెన్నో .. బడి బస్సుల ప్రమాణాలపై ప్రతి ఏడాది లాగానే ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యాజమాన్యాలు ఫిట్‌నెస్ ప్రమాణాలు పాటిస్తున్నాయా .. లేదా ఒక వేళ ఫిట్‌నెస్ లేకపోయినా అధికారులు చూసిచూడనట్లుగా వదిలేసి వాటికి గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నారా ...? అనే ప్రశ్నలు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘ నాయకుల నుంచి ఉత్పన్నమవుతున్నాయి.

**ఇవి నిబంధనలు**

1. బస్సు మంచి కండీషన్‌లో ఉండేలా చూసుకోవాలి. 15 ఏళ్ళ జీవిత కాలం దాటకూడదు. బస్సుకు పసుపు రంగు తప్పక ఉండాలి.
2. బస్సు స్టీరింగ్, బ్రేకులు, టైర్లు, ఇండికేటర్‌లు, వైపర్లు, అత్యవసర ద్వారం, కిటకీలకు గ్రిల్స్ అమర్చడం, పిల్లలు బస్సు ఎక్కేందుకు, దిగేందుకు అనువుగా ఉండాలి.
3. ముఖ్యంగా డ్రైవర్ ఆరోగ్యంగా ఉండాలి. నెలకోసారి బీపీ,షుగర్, కంటి పరీక్షలు చేయించాలి. మద్యం తాగి వాహనం నడపకూడదు. డ్రైవర్‌కు లైసెన్స్ విధిగా ఉండాలి.
4. ప్రతీ బస్సులో ప్రథమ చికిత్స బాక్స్ ఉండాలి. సైడ్ మిర్రర్లు, లైట్లు, బస్సు వెనుక ఎరుపు రంగు రేడియం టేపు, ముందు తెలుపు రంగు రేడియం అతికించి ఉండాలి.

**ఫిట్‌నెస్ లేకుండా సీజ్ ...**

**ఐ.లావణ్య, జిల్లా రవాణా శాఖ అధికారి**



జూన్ వరకు గడువు ఉన్నా బస్సుల ఫిట్‌నెస్ త్వరగా పూర్తి చేసుకోవాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచిస్తున్నాం. ఫిట్‌సెన్ పరీక్షలు చేయించుకుని ధృవీకరణ పత్రాలు తప్పనిసరి పొందాల్సి ఉంటుంది. బస్సులను పక్కాగా పరిశీలించాకే ఫిట్‌నెస్ ధృవీకరణ పత్రాలు జారీ చేస్తాం. నిబంధనలు పాటించని బస్సులు రోడ్లపైకి రావద్దు. ఫిట్‌నెస్ లేని వాహనాలు పట్టుబడితే సీజ్ చేస్తాం.

# అట్టాహాసంగా ప్రారంభమైన అయ్యప్ప స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

చౌటుప్పల్, జూన్ 18 ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ సత్యదేవ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం అట్టాహాసంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఉదయం సుప్రభాసేవ, గోపూజ, ధ్వజారోహణము, స్వస్తి పుణ్యాహవాచన కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు -సంధ్య దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, బొడిగె అరుణ బాలక్రిష్ణ, బండమీది మల్లేశం, ఉబ్బ వరమ్మ వెంకటయ్య, తాడూరి పరమేష్, రామాలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, ఆలయ ప్రతినిధులు తూర్పాటి శంకర్, చింతల సాయిలు, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, మంచికంటి భాస్కర్‌గుప్తా, సుక్క సుదర్శన్, ఊడుగు రమేష్, అంతటి రాము, బొద్దు రాజేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కాసుల వెంకటేశం, దాసోజు మధు, శంకర్, నర్సింహా, గుర్రం వెంకటేశం, దాసోజు లింగాచారి, ఆలయ అర్చకుడు ఓంకారశాస్త్రి పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

..75వేల ఆస్థి నష్టం

పెన్‌పహాడ్,18జూన్,ప్రభాతవార్త :



ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో ఆవు మృతి చెంది సుమారు 75వేల ఆస్థినష్టం జరిగిన సంఘటన మండల పరిధిలోని చిన్నగారెకుంట తండా గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు ధరావత్ చాంప్లాకు చెందిన ఆవును అడవిపై మేతకు వదిలిపెట్టగా, ఆవు మేత మేసుకుంటూ వెళుతూ రోడ్డుపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న విద్యుత్ తీగలను ప్రమాదవశాత్తు తగలడంతో విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది.రూ.75వేల ఆస్థినష్టం జరిగిందని బాధితుడు తెలిపారు.విద్యుత్ అధికారులు పరిశీలించి తనకు నష్ట పరిహారం అందించాలని కోరారు.

## నీట్ పేపర్ లీకేజి ఘటనలో నిందితులను శిక్షించాలి : జక్కి నగేష్

బీబీనగర్, జూన్ 18 ప్రభాతవార్త



దేశంలో జరిగిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ సంఘటనపై విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని బిఆర్‌ఎస్‌వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నీట్ పరీక్ష లీకేజిపై కేంద్రం స్పందించకుండా ఎవ్వరైతే రేట్స్ మార్కులు పొందారో వారి స్కోర్ కార్డు రద్దు చేసి వారి మళ్లీ పరీక్షలు నిర్వహించడం అంటే నీట్ అవకతవకలను పక్కదారి పటించడమేనన్నారు. నీట్ పరీక్షలపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని, వాటిని నివృతి చేయకుండా ఎన్‌టిఎ ఏకపోంగా వ్యవహరిస్తుందన్నారు. పరీక్ష కంటే ముందు రోజు బీహార్‌లోని పాట్నాలో 13 మంది పేపర్ లీకేజి విషయంలో అరెస్టు చేశారన్నారు. హర్యానాలో ఒక పేపర్ సెంబర్ కలిగిన ఎనిమిది మంది విద్యార్థులకు ల్యాప్ ర్యాంకులు వచ్చాయన్నారు. రాజస్థాన్ గుజరాత్‌లో కూడా ఇలాంటి లీకేజి అంశాలు ముందుకు వచ్చాని, వాటిపై విచారణ చేపట్టాలన్నారు. పరీక్ష హాజరైన 24 లక్షల మంది విద్యార్థులు రీ ఎగ్జామ్ నిర్వహించి ఎన్‌టిఏ రద్దు చేయాలన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఆలేరు రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఆలేరు ప్రభాతవార్త:





ఆలేరు జీడికల్ మార్గంలో శారాజీపేట దుర్గమ్మగుడి సమీపంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఇద్దరి పరిస్థితి విషమంగా మారింది. పోలీసుల కథనం ప్రకారం.. యాదాద్రి జిల్లా గుండాల మండలం బ్రాహ్మణపల్లికి చెందిన గవ్వల అయిలయ్య(47), మేడ ఐలయ్య, కవిత హైదరాబాదు నుంచి స్వగ్రామమైన బ్రాహ్మణపల్లికి సోమవారం రాత్రి కారులో బయలుదేరారు. రాత్రి 12 గంటల సమయంలో శారాజపేట సమీపంలోకి చేరిన క్రమంలో గతంలో మరమ్మత్తులకు గురైన రోడ్డు వద్ద కారు అదుపుతప్పి రోడ్డు పక్కన కంపచెట్లలో పడి పోయింది. ఈ ఘటనలో గవ్వల ఐలయ్య అక్కడికక్కడే మృతి చెందగా, మేడ ఐలయ్య, కవితకు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరికి పక్కటెముకలు విరిగాయి. క్షతగాత్రులను మొదటగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి అనంతరం హైదరాబాదులోని ఒక ప్రైవేటు ఆసుపత్రి తరలించారు. సంఘటన విషయమై మంగళవారం అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆలేరు ఎస్సై జి.వెంకటశ్రీను చెప్పారు.

## విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

హాలియా, ప్రభాతవార్త, జూన్ 18:



విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముడుసు ప్రకాష్ అన్నారు. మంగళవారం పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరురాతి అమృతయ్య, పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వడ్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజి సర్పంచ్ సత్యనారాయణ మృతి

గరిడేపల్లి, జూన్ 18 ప్రభాతవార్త



మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన మాజి సర్పంచ మండల తెలుగుదేశం సీనియర్ నాయకులు బిల్లా సత్యనారాయణ(50) అకాల మరణం చెందారు. మంగళవారం సత్యనారాయణ అంత్య క్రియలు నిర్వహించారు. వివాద రహితుడిగా పేరు తెచ్చుకున్న బిల్లా సత్యనారాయణ అందరి వాడిగా మన్ననలు పొందారు. 2006 సంవత్సరంలో జిల్లాలో అతి పెద్ద గ్రామపంచాయతీలలో ఒకటైన పొనుగోడు గ్రామానికి సర్పంచుగా ఎన్నికై 2011 వరకు పనిచేశారు. మొదట సిపిఎం పార్టీలో పనిచేసిన సత్యనారాయణ అనంతరం జరిగిన సమకాలిన రాజకీయ పరిస్థితులలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఏ పార్టీలో ఉన్నప్పటికి అందరితో కలివిడిగా ఉండి వివాదరహితునిగా పేరు తెచ్చుకున్నారు. సత్యనారాయణకు భార్య ఇద్దరు పిల్లలున్నారు. సత్యనారాయణ మృతదేహనికి తెలుగుదేశం, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. అంత్యక్రియలలో పెద్ద ఎత్తున గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు, మాజి సర్పంచులు, ఎంపిటిసీలు తదితరులు పాల్గొన్నారు.


## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంకు చెందిన కుందేళ్ళ సంపత్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై మృతి చెందాడు. మృతుని తండ్రి కుందేళ్ళ గణేష్ ఫిర్యాదు మేరకు సోమవారం ఎస్సై సుధాకర్ రెడ్డి వివరాలు తెలిపారు. ఈనెల 16వ తేదీన బైక్‌పై పారుపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో పరమేశ్వర్ వ్యవసాయ భావి సమీపంలో సూర్యవంశం రాజేందర్ అనే వ్యక్తి అజాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ ఎదురుగా వచ్చి ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలపాలైన సంపత్ చికిత్స నిమిత్తం భువనగిరి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సంపత్ రాత్రి 10:30 నిమిషములకు మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళా సాధికారితపై అవగాహన సదస్సు

బీబీనగర్, జూన్ 18 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు సెక్టార్ పరిధిలో మంగళవారం జిల్లా మహిళా సాధికారితపై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. లింగ వివక్షత, సమానత్వం, గృహ హింస, బాల్య వివాహాలు, స్త్రీయ స్వాతంత్ర్యం తదితర అవశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం బృందం జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ హర్ష, జెండర్ స్పెషలిస్టు నిఖిత, మనీషా, అంగన్‌వాడి టీచర్లు శోభారాణి, అమల, రహీమున్నిసా, తల్లులు, మహిళలు తదితరులున్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



మద్దిరాల, జూన్ 18 ప్రభాతవార్త: ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుమ్మడవెల్లి చెందిన మరికంటి సత్తయ్య(65) గత నాలుగు సంవత్సరాల నుండి కడుపు నొప్పి బాధతో బాధపడుతూ ఉన్నాడు. ఆపరేషన్ చేసిన కానీ నొప్పి తగ్గకపోవడంతో నొప్పి భరించలేక గ్రామం పక్కనే ఉన్న తన వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి వేప చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని కుమారుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పరీక్షల నిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఏఎస్ఐ నాగయ్య తెలిపారు.

## నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ శివారులో నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడి చేశారు. ఎక్సైజ్ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు సూపరిండెంట్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ముల్కనూర్ శివారులోని వడ్డెర కాలనీ చెందిన కొందరు మహిళలు అక్రమ నాటు సారా కాస్తున్నారని సమాచారంతో దాడులు చేయగా నిర్వాహక మహిళల పరారు కాగా 15 లీటర్ల నాటు సారా 100 లీటర్ల బెల్లం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్, కోటి, వీరమల్లు, లాలయ్య, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని

**నడిగూడెం,జూన్18,(ప్రభాతవార్త :**



ప్రభుత్వ కార్పొరేట్ విద్యాసంవత్సరంలో విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహాం మాదిగ కోరారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ .. గత ప్రభుత్వం కేజీ టూ పీజీ విద్యను విద్యార్థులకు అందిస్తామని, ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందు పరిచినప్పటికి 10 సంవత్సరాల పరిపాలనలో మాయమాటలు చెప్పి మోసం చేశారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వం 12వేల పాఠశాలలను మూసి వేసిందని అన్నారు. బడుగు, బలహీన వర్గాల పిల్లలకు సరైన విద్య అందక అన్ని రంగాల్లో వెనుకబడిపోతున్నారని అన్నారు. నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లను నిరుపేద విద్యార్థులకు కేటాయించాలన్నారు. ఈ నెల 19న హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు వీరబాబు, గురవయ్య, బాణాల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ముందుకు సాగని మెట్టపంటల సాగు

**నడిగూడెం,జూన్18,(ప్రభాతవార్త :**

మండలంలో ఆయకట్టు లేని గ్రామాల్లో మెట్టపంటల సాగు ముందుకు వెళ్ళని పరిస్థితి నెలకొంది. వర్షాలు లేకపోవడంతో కంది, పెసర మొక్కజొన్న తదితర మెట్టపంటలు సాగు చేసేందుకు రైతులు ముందుకు రావడం లేదు. విత్తనాలను సిద్ధం చేసుకుని పంటల సాగుకు సిద్ధంగా ఉన్నారు. ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో నష్టపోతామేమోనని ఆందోళన చెందుతున్నారు. నడిగూడెం బృందావన పురం, వేణుగోపాలపురం, కరివిరాల, చెన్న కేశవాపురం, తదితర గ్రామాల్లో ఎక్కువశాతం మంది రైతులు మెట పంటలు సాగు చేస్తారు. ఆయకట్టు లేని గ్రామాలు కావడంతో చెరువులు, బోర్లు, బావులపై ఆధారపడతారు. ఈ క్రమంలో వర్షాలు కురవకపోవడంతో నష్టపోతామని పంటల సాగు చేపట్టలేదు. గత సంవత్సరం కూడా తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కంది, పెసర, వేరుశెనగ, మొక్కజొన్న, తదితర పంటలు, దిగుబడి తగ్గి నష్టపోయారు. వర్షాలు కురవాలని, వరుణ దేవుడిని ప్రార్థిస్తున్నారు.

## రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి

**నడిగూడెం,జూన్18,(ప్రభాతవార్త :**

మండలంలోని నారాయణపురం గ్రామం క్రాస్ రోడ్డు నుంచి కిలోమీటర్ దూరం రోడ్డు అధ్వానంగా తయారైనందున నిర్మాణ పనులు చేపట్టాలని సీపీయం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. ఐదారు సంవత్సరాలుగా రోడ్డు అధ్వానంగా ఉన్నప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. నిధులు మంజూరు అయినప్పటికి నిర్మాణ పనులు చేపట్టడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు. కంకర తేలి గుంటలు పడి కిలోమీటర్ దూరం ప్రయాణించాలంటే ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రధాన రహదారి కావడంతో నిత్యం ఎన్నో గ్రామాలకు వందలాది సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ఇబ్బందులను గుర్తించి వెంటనే బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి గావించాలని వీరాంజనేయులు కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నడిగూడెం,జూన్18,(ప్రభాతవార్త :**

మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో 1997 –1998 విద్యాసంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. చదువుకునే రోజుల్లోనే జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని తెలుపుకుంటూ సంతోషంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ విజయం వెనుక గురువుల పాత్ర ఎంతగానో ఉందని అన్నారు. ఉపాధ్యాయులు నేర్పిన విద్యాబుద్ధుల కారణంగా జీవితంలో స్థిర పడ్డామని అన్నారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపేందర్, గురువులు సత్య నారాయణరెడ్డి, జగన్‌మోహన్‌రావు, సోమయ్య, సత్యనారాయణ, నాగేశ్వరరావు, నర్సింహారావులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు రామయ్య, రామకృష్ణ, ఉపేంద్రచారి, వినోద, ఎల్లమ్మదేవి, తదితరులు పాల్గొన్నారు.



## భూముల మార్కెట్ విలువ పెంపుకై సమీక్ష సమావేశం

**కోదాడ ప్రభాతవార్త:**



వ్యవసాయ భూముల మార్కెట్ విలువ పెంపుపై కోదాడ ఆర్డిఓ సిహెచ్. సూర్యనారాయణ అధ్యక్షతన కోదాడ ఆర్డిఓ కార్యాలయంలో డివిజన్‌లోని అన్ని మండలాల తహసిల్దారులు ఎంపీడీవో మున్సిపల్ కమీషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల మేరకు భూముల మార్కెట్ విలువ పెంపు కోసం కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రమాదేవి, సబ్ రిజిస్ట్రార్ అశోక్, తహసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

**కోదాడ ప్రభాతవార్త:**



మున్సిపల్ పరిధిలోని తమ్మర గ్రామంలోని సుందరయ్య కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పురిల్లు దగ్ధమైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తమ్మర గ్రామానికి చెందిన మొగిలి వెంకన్న తన కుటుంబ సభ్యులతో సుందరయ్య కాలనీలో నివాసం ఉంటున్నాడు. మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగడంతో పూరి గుడిసె మొత్తం బూడిదయింది. ఇంట్లో ఉన్న సామాన్లు, ఇటీవల గొర్రెలు అమ్మగా వచ్చిన రూ.4లక్షలు, టీవీ, మూడు తులాల బంగారం, రెండు బీరువాలు దగ్ధమైనట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. ఇంట్లో నిండుగా రెండు గ్యాస్ సిలిండర్లు ఉండడంతో చుట్టుపక్కల ఇండ్ల వారు భయాందోళనకు గురయ్యారు. ఆ ఇంటికి అనుకునే అంగన్వాడీ కేంద్రం కూడా ఉండడంతో ఏమీ కాకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది, హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్ స్పందించి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి ప్రభుత్వం తరపున కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**కోదాడ ప్రభాతవార్త:**

విద్యుత్ సరఫరాలో వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేసినట్లు ఎస్‌పీడీఎల్ హుజూర్‌నగర్ డీఈఎన్ వెంకట నర్సయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం కోదాడ సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కోర్టు హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఫోరంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం, హెచ్చుతగ్గులు, మీటర్, బిల్లుల సమస్యలతో పాటు కొత్త సర్వీసు మంజూరిలో జాప్యం, యాజమాన్య బదిలీ, ట్రాన్స్ ఫార్మర్ల మార్పిడి వంటి సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని, ఈ అవకాశాన్ని రైతులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని డీఈ సూచించారు.





## నేడు మండల సర్వసభ్య సమావేశం

**మునగాల ప్రభాతవార్త:**

నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 12:30 గంటలకు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి మండలంలో సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు అధికారులు విధిగా హాజరు కావాలన్నారు. గత మూడు నెలలుగా నిర్వహించిన పనులు నిర్వహించబోయే పనులపై చర్చించనున్నట్లు తెలిపారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

**కోదాడ ప్రభాతవార్త:**



పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి ఆకు పూజ, పంచామృత అభిషేకాలు, తిరొక్క పూలతో ప్రత్యేక అలంకరణ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు మంచి కంటి గురుస్వామి, అరుణ, పూలవర్తి సుజన్ కుమార్, రాగ శ్రీ, కందిబండ ఉపేందర్ రావు, కృష్ణవేణి, శివ, పోలిశెట్టి సురేష్, స్వాతి, నెలవారి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, ఆలయ సెక్రటరీ కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ పాల్గొన్నారు.

## సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**



అన్నిశాఖల జిల్లా అధికారులు సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి పేర్కొన్నారు. నూతన జిల్లా కలెక్టర్‌గా ఆదివారం బాధ్య తలు స్వీకరించిన డా.శారదా దేవి మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం, శాఖల వారిగా సంక్షిప్త సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మానవతా దృక్పథంతో సేవలు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, అట్టడుగు వర్గాలకు, అర్హులకు అందేలా కృషి చేస్తామ న్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అందరు అధికారులు సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జిల్లాలోని అన్ని శాఖల అధికారులు నూతన జిల్లా కలెక్టర్ డా.సత్య శారదాకు పుష్పగుచ్ఛం, మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, డిఆర్‌డీవో కౌసల్యదేవి, ఆర్డీవోలు, సీడమ్, దత్తు, కృష్ణవేణి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ వారి హెచ్చరిక టైటిల్‌లోగో ఆవిష్కరణ




### లోగోను ఆవిష్కరించిన డైరెక్టర్ తేజ

**కట్టంగూర్, జూన్ 18,ప్రభాతవార్త** నకిరేకల్ నియోజకవర్గంలోని పాలెం గ్రామానికి చెందిన కవి,రచయిత బెల్లి యాదయ్య సోదరుడు,విశ్రాంత ఆర్మీ, ఇంపాక్ట్ ట్రైనర్ బెల్లి జనార్ధన్ నిర్మిస్తున్న పోలీస్‌వారి హెచ్చరిక సినిమా టైటిల్ లోగోను యూత్ ఆడియన్స్ ఐకాన్ డైరెక్టర్ తేజ మంగళవారం హైద్రాబాద్ లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న దర్శకుడు తేజ మాట్లాడుతూ ఏ సినిమాకైన ప్రేక్షకులను ఆకర్షించేది, వారిని థియేటర్‌ల వద్దకు నడిచేలా చేసేది టైటిల్ మాత్రమే అని ఈపోలీస్ వారి హెచ్చరిక అనే టైటిల్ కూడా అలాంటి శక్తివంతమైన మాస్ టైటిల్ అన్నారు. ఈ టైటిల్, దర్శక నిర్మాతలకు కొంగు బంగారంగా మారి విజయాన్ని చేకూరుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా పాలెంనకు చెందిన నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడుతూ విజయాలను సెంటిమెంట్‌గా మలుచుకున్న సక్సెస్ ఫుల్ దర్శకుడు తేజ గారి చేతుల మీదుగా మా సినిమా పబ్లిసిటీనీ ప్రారంభించడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, దీనిని ఒక శుభసూచికగా మేము భావిస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో దర్శకుడు బాబ్జీ,యూనిట్ సభ్యులు సన్నీ అఖిల్, అజయ్ ఘోష్, రవికాలే, గిడ్డేశ్, శుభలేఖ సుధాకర్, షియాజీషిండే, హిమజ, జయ వాహినీ, శంకరాభరణం తులసి, ఖుషి మేఘన,రుచిత, గోవింద, హనుమ, బాబురాం, కెమెరామెన్ నళినీ కాంత్, సంగీత దర్శకులు గజ్వేల్ వేణు, ఎడిటర్ శర్వాణి శివ,శ్రీకాంత్ భోక్రె, హనుమంతరావు, ఎన్.పి. సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# లింగనిర్ధారణ చేపడితే కఠిన చర్యలు తప్పవు

### -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



లింగనిర్ధారణ చేయడం చట్టరిత్య వ్యతిరేకమని స్కానింగ్ సెంటర్లు ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మంది రంలో జరిగిన పిసిఅండ్‌పిఎన్‌డిటి చట్టం (లింగనిర్ధారణ నిరోదక చట్టం) జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అలాగే పోలీసులు, స్వచ్ఛ ంద సంస్థల సహకారంతో డేకాయ్ ఆపరేషన్స్ నిర్వహించాలని అన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠినంగా శిక్షించబడుతారని అన్నారు. గ్రామ స్థాయిలో ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణి స్త్రీలకు లింగ వివక్షతపై అవగాహనతో పాటు వారిపై నిఘా ఉంచాలని చెప్పారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్నటువంటి ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థల సహకారంతో లింగ నిష్పత్తిని పెంచేందుకు ప్రత్యేక శ్రద్ద వహించాలలన్నారు. ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సాంబశివరావు, ఏసిపి దేవేందర్‌రెడ్డి, డిడబ్ల్యూవో మధురిమ, జిల్లా కోర్టు, ముఖ్యపాలనాధికారి, శోభారాణి, మారి స్వచ్ఛంద సంస్థ సభ్యులు, ఆర్ కృష్ణమూర్తి, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి యాకుబ్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, జూన్ 18 ప్రభాతవార్త :*



జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. మంగళవారం నాడు జిల్లాలోని జడ్పీ కార్యాలయంలో జడ్పీచైర్‌పర్సన్ భాగ్యలక్ష్మీ అధ్యక్షతన జిల్లా పురోగతిపై ఏర్పాటు చేసిన సర్వసభ్యసమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా ప్రగతిపట్ల తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. పరిపాలన వ్యవస్థను మార్గదర్శకంగా ముందుకు నడపడమే ఈ సమావేశ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామాల్లో మండలాల్లో ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే తమ దృష్టికి తీసుక రావాలని కోరారు. వాటిని పరిష్కరించేందుకు కృషిచేయాలని సూచిం చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పనులను పునః ప్రారం భిస్తామని తెలిపారు. యాక్షన్‌ప్లాన్‌ను రూపొందించుకొని సంబంధించిన శాఖల పనులను ప్రతీరోజు పర్యవేక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వివరించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించి చేపట్టిన మౌళిక వసతుల పనులు జిల్లాలో 82శాతం పాఠశాలల్లో పూర్తయ్యిందని తెలిపారు. పదిలక్షల మంది ఉపాధిహామీ పథకం కింద లబ్ధిపొందు తున్నారని, ఈ మేరకు జిల్లా ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. అలాగే ప్రాథ మిక ఆరోగ్యకేంద్రాలు, సీహెచ్‌సీలను ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగు తుందని తెలిపారు. విధులకు హాజరుకాని వైద్యులపై తగినచర్యలు తీసు కోవడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు జిల్లా పురోగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసమావేశంలో జడ్పీ సీఈవో అనిల్ కుమార్, జిల్లా అధికారులు, అన్ని మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్ధుల కోసం ప్రత్యేక బస్సులు

### -ఆర్టీసీ అధికారులకు మంత్రి పొన్నంకు ప్రత్యేక ధన్యవాదాలు

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం మంత్రి పొన్నం చొరవతో ప్రత్యేక బస్సులు మంజూరు చేయడం జరిగిందని సీనియర్ కాంగ్రెస్ నాయ కులు కొలుగూరి రాజు తెలిపారు. మంగళవారం మంత్రి పొన్నం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. భీమదేవరపల్లి మండల పరిధిలోని గ్రామాల నుండి మోడల్ స్కూల్ విద్యార్ధుల కోసం ప్రత్యేకంగా బస్సులు వేయడం హర్షం వ్యక్తం చేశారు. భీమదేవరపల్లి మండల పూర్వ గ్రామాలకు జిల్లా కేంద్రం నుండి రాత్రి వేళలో ప్రయాణికుల సౌకర్యార్థం మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ నుండి రాష్ట్ర రాజధానికి ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను మంజూరు చేయడంతో ఆర్టీసీ అధికారి శ్రీలత, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు ప్రజల, ప్రయాణికుల తరపున, మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, వైస్ ఎంపీపీ ఏజ్రా, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదరి రవి, మీసం మహేష్, నేతల మోహన్, మడిపల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి - భరత్

*నార్కట్‌పల్లి, జూన్ 18 ప్రభాతవార్త*

భారత జాతీ కాంగ్రెస్ పార్టీ మాజి అధ్యక్షుడు భారత యువజన కాంగ్రెస్, భారత జాతీయ విద్యార్థి యునియన్‌లకు చైర్ పర్సన్ మరియు అఖిల భారత కాంప్రగెస్ కమిటి ప్రధాన కార్యదర్శి ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు , అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించనున్నామని కావున నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మాజీ జడ్పీటిసి నర్సింహను పరామర్శించిన గుమ్మల

*కట్టంగూర్,జూన్ 18,ప్రభాతవార్త*



ఇటీవల కంటి శస్త్రచికిత్స చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటిసి, టిపిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహను మంగళవారం నల్లగొండ మాజీ జడ్పీటిసి,నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి పరామర్శించారు. ఈమేరకు నర్సింహ ఇంటివద్దకు ఆరోగ్యపరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు కత్తుల కోటి, ముక్కాముల శేఖర్ తదితరులు ఉన్నారు.

# అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ టిఎస్. దివాకర

*ములుగు, జూన్ 18, ప్రభాతవార్త :*



జిల్లా స్థాయి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్. దివాకర అన్నారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జీ లతో జిల్లా అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వ యంతో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించాలని, ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు అందరూ తప్పక హాజరు కావాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల పై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకుంటారని ఆ నమ్మకాన్ని కోల్పోకుండా విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు ప్రజలకు 24/7 అందుబాటులో ఉంటానని తెలిపారు. అధికారులు ఈ ఆఫీస్ ఉపయోగించాలని, ఈ ఆఫీస్ నిర్వాహణపై అధి కారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తే ఉద్యోగుల పేరు చరిత్రలో నిలిచిపోతుందని అదే స్ఫూర్తితో బాధ్యతా యుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజల మన్నన పొందాలని సూచించారు. అధికారులు గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, డిఆర్‌డిఓ శ్రీనివాస్ కుమార్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య, ఎస్సీ ఈడి తుల రవి, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, విద్యాశాఖ అధికారి జి. ఫాణిని, డిడబ్ల్యుఓ స్వర్ణలత లెనిన మైనార్టీ అధికారి ప్రేమలత, జిల్లా వ్యవసాయాధికారి విజయ్ చంద్ర, సివిల్ సప్లై మేనేజర్ బి. రాంపతి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచాలి

## ..ఏఐటియుసి డిమాండ్



**చింతపల్లి,18జూన్,(ప్రభాతవార్త :** అంగన్వాడీ టీచర్లకు,హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు 10లక్షలు,హెల్పర్లకు 5లక్షలు ఇవ్వాలని ఏఐటియుసి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. మంగళవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో చింతపల్లి సిడిపిఓ లావణ్యకు మెమొరాండం అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యురాలు జి.రమణ మాట్లాడుతూ గతంలో 24 రోజుల సమ్మె చేసినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్,వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని వాటిని వెంటనే అమలు చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పినవిధంగా నెలకు 18వేలు వేతనం చెల్లించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రస్తుతం హెల్పర్లకు 50వేలు,టీచర్లకు లక్ష రూపాయలు ఇవ్వడం అన్యాయమన్నారు. గతంలో 24 రోజుల సమ్మె చేస్తే నేటికి సమ్మెకాల వేతనాలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రోజురోజుకు పని భారం పెరుగుతుంది తప్ప వేతనాలు పెరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వెబ్‌సైట్‌లో అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేయడం వల్ల ఎలాంటి సంక్షేమ పథకాలు నోచుకోవడంలేదని, ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని సంక్షేమ పథకాలకు అంగన్వాడీ టీచర్లు,ఆయాలను అర్హులుగా ప్రకటించాలని కోరారు.నూతన ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీలతో చర్చలు జరిపి వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు నాయకులు ఆర్.పద్మావతి, జి.అంజలి, ప్రమీల,తదితరులు పాల్గొన్నారు.




# హామీలు అమలు పర్చడంలో కాంగ్రెస్ విఫలం

## ..జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం



**చండూరు రూరల్,18జూన్,(ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో విఫలం చెందిందని చండూరు జడ్పీటిసి కర్నాటి వెంకటేశం అన్నారు.మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చండూరు ఎంపిపికి కాంగ్రెస్ మెజార్టీ ఎంపిటిసి సభ్యులు లేకున్నా కుట్ర రాజకీయాలు చేస్తూ ఎంపిపి పదవిని దక్కించుకోవడంలో విఫలం చెందారన్నారు.ఎంపిపి పదవి దక్కించుకోవడంలో బిఆర్ఎస్ పార్టీ సఫలం అయ్యిందన్నారు. అనంతరం చండూరుకు నూతనంగా ఎంపికైన అవ్వారి గీత శ్రీనివాస్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గొరిగె సత్తయ్య,చెరుపల్లి భాస్కర్,కావలి మంగమ్మ, ప్రసాద్, తిప్పర్తి లక్ష్మమ్మ,అవ్వారి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య

**దేవరకొండ, జూన్ 18, (ప్రభాతవార్త):** పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు అధికారులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పట్టణంలో స్థానిక ఎంపిడివో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు రాక, పూట గడవక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలలో కార్మికులుగా నిరుపేద కుటుంబాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు చెందిన వారే ఉన్నారని తెలిపారు. విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనేక గ్రామపంచాయతీలలో కార్మికులకు నెలలు తరబడి పెండింగ్ వేతనాలు చెల్లించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు.వెంటనే అధికారులు కార్మికుల వేతనాలు తక్షణమే చెల్లించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, అంజయ్య, పుష్పమ్మ, లక్ష్మి, బయన్న, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే బాలు నాయక్ సమీక్ష



**దేవరకొండ, జూన్ 18, (ప్రభాతవార్త):** పట్టణంలోని తమ నివాసంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మంగళవారం నియోజకవర్గంలో పనిచేసే ఇరిగేషన్ శాఖ, విద్యుత్‌శాఖ అధికారులతో వేర్వేరుగా సమీక్ష సమావేశం నిర్వహించారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేసి, భూ సేకరణ ఆర్ అండ్ ఆర్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. డిండి కాల్వల పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని, ఆధునీకరణ ప్రతిపాదనలను సిద్ధం చేయాలని తెలిపారు. రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వర్షాకాలం కావడంతో నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. పాత స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను వేసి ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండి ఇబ్బంది కలగకుండా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ శాఖ, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# చండూరు ఎంపిపిగా అవ్వారి గీతా శ్రీనివాస్



**చండూరు,18జూన్,(ప్రభాతవార్త :** చండూరు ఎంపిపిగా గట్టుప్పల్ గ్రామానికి చెందిన ఎంపిటిసి సభ్యురాలు అవ్వారి గీత శ్రీనివాస్ ఎంపికయ్యారు. మంగళవారం ఆర్డీవో సుబ్రమణ్యం ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపికను నిర్వహించారు. ఐదుగురు బిఆర్ఎస్ ఎంపిటిసిలు హాజరయ్యారు. అనంతరం అవ్వారి గీతను ఎంపిపిగా ఎన్నుకున్నారు.మాజీ ఎంపిపి పల్లె కళ్యాణి రవికుమార్‌తో పాటు పెండోట వెంకటమ్మ,ముగ్గురు కాంగ్రెస్ ఎంపిటిసిలు ఎన్నికకు హాజరు కాలేదు.గతంలో ఎంపిపి ఎన్నిక నిర్వహించగా, కోరం లేక వాయిదా పడింది.ఈ సారి కోరంతో సంబంధంలేకుండా వచ్చిన మెజార్టీ సభ్యులతోనే ఎంపిపి ఎన్నిక నిర్వహించినట్లు ఆర్డీవో సుబ్రమణ్యం తెలిపారు.ఇన్చార్జ్ ఎంపిపిగా ఉన్న అవ్వారి గీత ఇప్పుడు పూర్తి స్థాయి ఎంపిపి బాధ్యతలు చేపట్టారు.

# యోగా దినాన్ని జయప్రదం చేద్దాం



**చండూరు,18జూన్,(ప్రభాతవార్త :** ఈ నెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలని బిజెపి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మాదగోని నాగార్జున కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీ స్పెషాలిటీకి వెళ్లి జేబులు గుల్ల చేసుకోకుండా ,యోగా చేయడం అలవాటు చేసుకుంటే మంచిదని,ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు.మానవ శరీర సౌష్టవం ధృఢంగా ఉంచుతూ మానసిక ఆందోళన దూరం చేస్తూ ఎటువంటి రుగ్మతలకు తావు లేకుండా జీవితాన్ని సాఫీగా సాగడంలో ఎంతో తోడ్పాటును అందిస్తుందన్నారు. ధ్యానంతో మానవ శరీరంలోని మెదడు బ్యాటరీలా రీఛార్జ్ అవుతుందని,అందరూ యోగా సాధన చేసి ధృఢమైన మానసిక,శారీరక తత్వాన్ని పొందాలని ఆయన అభిప్రాయపడ్డారు.అదేవిధంగా జూన్ 21న జరుపుకునే యోగా దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ జిల్లా వ్యాప్తంగా తమతమ మండల కేంద్రాలలో గ్రామాలలో జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# తెగిన తీగలు.. భయందోళనలో ప్రజలు



**నార్కట్‌పల్లి, జూన్ 18 (ప్రభాతవార్త** ఒక పక్క ఉక్కపోత మరోవక్క ఈదురుగాలులు, అప్పుడప్పుడు కురిసే వానలతో ఉక్కిరిబిక్కిరవుతున్న గ్రామస్తులు తెగినవిద్యుత్ తీగలను చూసి మరింత భయాందోళనలు గురవుతున్నారు. మండలం లోని పలు గ్రామాలలో ఈదురు గాలులు వీచినప్పుడు, వానలు కురిసినప్పుడు పలు చోట్ల విద్యుత్ తీగలు తెగిపడుతున్నాయి.మంగళవారం మండల పరిధిలోని అక్కెనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో కురిసినటువంటి వర్షం వల్ల ఎస్సీ కాలనీలో విద్యుత్ తీగలు తెగి వ్రేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.మరి అధికారులు వెంటనే స్పందిస్తారో లేదో వేచి చూడాలి మరి...

# ప్రభుత్వ నిబంధనలను విత్తనషాపు దారులు పాటించాలి

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** విత్తన విక్రయ షాపు బాధ్యులు ప్రభుత్వ నియమనిబంధనల మేరకు విత్తనాలను రైతులకు విక్రయించాలని వరంగల్ కలెక్టర్ డా.సత్యశారదాదేవి అన్నారు. మంగళవారం వరంగల్‌లోని విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు జరిపిన నూతన కలెక్టర్ డా.సత్యశారదాదేవి ఆయా దుకాణంలో విత్తన నిలువలు, రికార్డుల పరిశీలన, ఆమె వెంట ఉన్న డీఏవో ఉషాదయాల్, తహసీల్దార్ ఇక్బాల్, ఇతర వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల

*నార్కట్‌పల్లి, జూన్ 18 ప్రభాతవార్త*

చెర్వుగట్టు దేవస్థాన మాజి ధర్మకర్తలు, నార్కట్‌పల్లి మాజి ఎంపిటిసి రాధారపు విజయలక్ష్మి భిక్షపతి దంపతుల ఆధ్వర్యంలో మండలంలోని షాపల్లి గ్రామంలోని తమ వ్యవసాయ బావి వద్ద నిర్వహించిన గ్రామ దేవతల పూజా కార్యక్రమాలలో నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు సుభిక్షంగా ఉండాలంటే గ్రామ దేవతల పూజలను నిర్వహించి వారిని ప్రసన్నం చేసుకోవడంతో అందరూ ఆత్మీయత అనుబంధాలను పెంపొందించడంతోపాటు, వ్యవసాయం మరియు ఇతర పాడి ఆధారిత రంగాలు కూడా అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. ఈ విధంగా అందరూ ఒకే చోట చేరి పూజలు నిర్వహించడం హర్షణీయమని అన్నారు. కార్యక్రమంలో మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, ఎంపిటిసి ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, వేముల నర్సింహ్మా, జెరిపోతుల భరత్, వేముల నర్సింహ్మా, వేముల సత్తయ్య, బింగి కొండయ్య, మట్టిపల్లి శ్రీను, దూదిమెట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






## ఎంజియు డిగ్రీ అల్మనేక్ విడుదల

*నార్కట్‌పల్లి, జూన్ 18 ప్రభాతవార్త*

వమాత్మాగాంధి విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్ర మూడు మరియు ఐదు సెమిస్టర్ల ఆల్మనేక్‌ను అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి విడుదల చేశారు. జూన్ 18 నుండి తరగతులు ప్రారంభించి నవంబర్ 1 నుండి పరీక్షలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్నల్ పరీక్షలు, సంక్రాంతి సెలవులు, ప్రిపరేషన్ హాలీడేస్ వంటి వివరాలను సవివరంగా పొందుపరిచారు.

## పలువురి మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, జూన్ 18 ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాలలో వివిధ కారణాల చేత మృతి చెందిన వారికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య నివాళులు అర్పించారు. మండలంలోని యడవెల్లి గ్రామానికి చెందిన సామ లక్ష్మమ్మ అనారోగ్యం తో అకాల మరణం చెందగా ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. శేరుబావి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బుతిరెడ్డి సంతోష్ రెడ్డి నానమ్మ పబ్బుతి రెడ్డి చిలకమ్మ అకాల మరణం చెందగా ఆమె పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన బిజ్జాల రాంబాబు తండ్రి బిజ్జాల సత్తయ్య అకాల మరణం చెందగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట జిల్లా నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, సర్పంచ్ సామ నరేందర్ రెడ్డి, బత్తుల జలంధర్ రెడ్డి, బత్తుల సురేందర్ రెడ్డి, అలుగుబెల్లి దయాకర్ రెడ్డి, బుచ్చి రెడ్డి, సామ మాధవ రెడ్డి, దామోదర్ రెడ్డి, విజయ్ రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మాజీ జెడ్పిటిసి జటంగి లక్ష్మివెంకట నర్సయ్య

*కేతేపల్లి, జూన్ 18, ప్రభాతవార్త:*



గుడివాడ గ్రామానికి చెందిన రాచకొండ రొడ్డ రేణుశ్రీ కి.శే. లింగయ్య ఇంటర్మీడియేట్ ప్రథమ ద్వితీయ సంవత్సరంలో ఎంపిసి గ్రూపు984 మార్కులు సాదించిన విషయాన్ని జిల్లా వార్తపత్రికల్లో ప్రచురించిన దానిని చూసి మాజీ కేతేపల్లి జెడ్పిటిసి జటంగి లక్ష్మి వెంకట నర్సయ్య దంపతులు ఆదివారం గుడివాడ గ్రామానికి విచ్చేసిన రేణుశ్రీకి పై చదువుల ఖర్చుల నిమిత్తం రూ. 5వేలు ఆర్థిక సాయాన్ని అందజేయడం జరిగింది. అలాగే ఇలాంటి ప్రతిభ గల విద్యార్థికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేస్తూ ఎమ్మెల్యే దృష్టికి గాని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి గాని తీసుకువెళ్లి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తారని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గుడివాడ మాజీ సర్పంచి ఎస్‌కె. నఫీస్ లతీఫ్, కోనేటి ఎల్లయ్య, ఆర్ లింగయ్య, గాజుల ప్రభాకర్, కేతేపల్ల టీచర్ జటంగి వీరస్వామి, జలంగి సైదులు, వీరబోయిన వీర స్వామి, దువ్వని ఎర్రయ్య, ఏపూరి జగన్నాథం, నాగభూషణం, రవి శ్రీను, సతీష్, వి. రవి, గోపి. పి. సైదులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రోత్సాహక బహుమతులు అందజేత

*చిట్యాల, జూన్ 18, ప్రభాతవార్త :*



స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్థానిక ఆర్యవైశ్యుడు కొరివి వెంకన్న తన తల్లిదండ్రులు బుచ్చయ్య సుశీలమ్మ జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతిలో మొదటి ర్యాంకు పొదిన పొలాస శ్రీవిద్యకు రూ.20వేలు, రెండవ ర్యాంకు సాధించిన పబ్బతి రెడ్డి సుష్మకు రూ. 10వేలు, మూడవ ర్యాంకు సాధించిన అనియాకు రూ. 5వేలు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, కొరివి వెంకన్న, కూతురు అల్లుడు పాల్వాయి శ్రీనివాస్ అర్చనలు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆర్యవైశ్యులు ఇమ్మడి వెంకన్న, పందిరి రమేష్, బూరుగు కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## కేతేపల్లిలో జాతీయ నులి పురుగుల నిర్మూలన శిక్షణ సమావేశం

*కేతేపల్లి, జూన్ 18, ప్రభాతవార్త:*



జాతీయ నులి పురుగుల నిర్మూలన శిక్షణ సమావేశం ఆరోగ్య కేంద్రం కేతేపల్లి నందు నిర్వహించటం జరిగింది. 20.06.2024న అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల, కళాశాలలో మరియు అంగన్వాడీ కేంద్రాలలో అల్బెండజోల్ మాత్రను 1 నుండి 19 సంవత్సరాల వయస్సు పిల్లలకు వేయవల్సిందిగా వైద్యాధికారి డాక్టర్ అర్చన తెలిపారు. ఈ సమావేశంలో సిహెచ్‌ఓ సుందర్, ఆరోగ్య పర్యవేక్షకులు జగదీష్‌రెడ్డి, కమల, ఆరోగ్య కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొనటం జరిగింది.

## ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం

*నార్కట్‌పల్లి, జూన్ 18 ప్రభాతవార్త*



ఎన్నికల వాతావరణం ముగిసిందని ఇక రాష్ట్రంలో ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించాలని , ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని యల్లారెడ్డి గూడెం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇచ్చిన హామీలను, ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమయినప్పటికీ రైతులకు ఇప్పటివరకు విత్తనాలు, ఎరువులు సక్రమంగా అందలేదని, నకిలీ విత్తనాలను అరికట్టాలని , రెండు లక్షల రుణమాఫీని విడతల వారీగా కాకుండా ఒకేసారి చేయాలని అన్నారు. ఈ నెల 19న హైద్రాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సిపిఐఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులకు మండలం నుండి 15 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరందరూ తరగతులలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్‌ఎంపిపి కల్లూరి యాదగిరి, మండల కమిటి సభ్యులు దండు రవి, దండు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు పడాలని ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, జూన్ 18 ప్రభాతవార్త*

సకాలంలో వర్షాలు పడక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వర్షాలు కురవాలని కోరుతూ మండలంలోని చెర్వుట్టు గ్రామంలో బొడ్రాయికి మరియు గ్రామ దేవతలకు బిందెలతో నీళ్ళు పోస్తూ వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామస్థులు. కార్యక్రమంలో తాజా మాజి సర్పంచ్ మల్గ బాలకృష్ణ, చీర మల్లేష్, చీర భిక్షం, బండ లింగయ్య, కడగంచి శంకర్, మొటె లక్ష్మణ్, మందుల నర్సింహ్మా, కోడూరి మల్లయ్య, గంట శేఖర్ , చీర శంకర్, మిర్యాల రమేశ్, దయ్యాల స్వామి, చీర నరేష్, కొప్పు శ్రీశైలం, కోడూరి శివ, మచ్చ జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



## కరుణ ప్రేమ త్యాగాలను చాటే పండుగ బక్రీద్



**కేతేపల్లి, జూన్ 18, ప్రభాతవార్త:** కరుణ ప్రేమ త్యాగాలను చాటే పండుగ బక్రీద్ ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని కొర్లపాహడ్ గ్రామంలోని ఈద్గాలోలో నమాజు ప్రార్థిస్తూ పవిత్ర సంకల్పంతో బక్రీద్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇందులో పాల్గొన్నవారు ఎండి యూసుఫ్‌జానీ, టిపిసిసి మైనార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్, ఇబ్రహీం, కెస్‌కె నాజం, సయ్యద్ హఫీజ్, భాయ్ ఎండి అబ్బాస్, సయ్యద్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి









పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బీఎల్ఆర్

**వేములపల్లి ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ఆదర్శ పాఠశాల అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించి సకాలంలో పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. బుధవారం వేములపల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి పురోగతిలో ఉన్న పనులను పరిశీలించి పాఠశాల హాజరు పట్టికలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అసౌకర్యం కలక్కుండా ప్రభుత్వం అన్ని రకాల వసతులను కల్పించి ఉచితంగా పుస్తకాలు దుస్తులు అందించడమే కాక రుచికరమైన మధ్యాహ్న భోజన సదుపాయం కల్పిస్తుందన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన విద్యార్థులకు విద్యాబోధన పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని, అలాంటివారిని వెంటనే విధుల నుండి తొలగిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులతో మాట్లాడి వసతి గృహంలో కల్పిస్తున్న సౌకర్యాల, అందిస్తున్న భోజనం మేను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలపై మొగ్గు చూపుతారన్నారు. ఆ దిశగా అధికారులకు, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ నాయక్, ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, కాంగ్రెస్ నాయకులు రావు ఎల్లారెడ్డి, మునగాల రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పుస్తకాలు విక్రయిస్తున్న
# గౌతమ్ మోడల్ స్కూల్‌పై వేటు

### పుస్తకాలను విక్రయిస్తున్న గదిని సీజ్ చేసిన ఎంఈఓ



**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని గౌతమ్ మోడల్ హై స్కూల్లో అక్రమంగా పుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తున్నందున తల్లిదండ్రులు ఎన్ఎస్‌యుఐ నాయకులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ మేరకు ఎన్ఎస్‌యుఐ నాయకులు గౌతమ్ మోడల్ స్కూల్ ఆవరణలో తనిఖీ చేయగా పుస్తకాలు అమ్ముతున్న గదిని సందర్శించి కలెక్టర్, డీఈఓలకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి ఎంఈఓని స్కూల్ వద్దకు పంపించి పుస్తకాలు విక్రయిస్తున్న గదిని సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రైవేట్ స్కూల్‌ల్లో అక్రమంగా పుస్తకాలను విక్రయిస్తున్నారని, దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అలాంటి స్కూళ్లపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎన్ఎస్‌యుఐ అండగా ఉంటుందని, ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే దిశగా వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి మహేందర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, జిల్లా కార్యదర్శి పాండాల శరత్, పట్టణ ఉపాధ్యక్షులు కార్తీక్, ఎండి.అసద్, అబ్దుల్, కౌశిక్, సద్దామ్, జలీల్, ఫిరోజ్, ప్రసాద్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు అందరికి ఆదర్శంగా నిలవాలి : తెడ్ల జవహర్ బాబు

### 1800 క్లబ్‌లు...లక్ష మంది సభ్యులతో వాసవి క్లబ్ సేవలు



**గరిడేపల్లి, జూన్ 18 ప్రభాతవార్త :** ఆర్యవైశ్యులు సమాజంలో అందరికి ఆదర్శంగా నిలవాలని వాసవి క్లబ్ అంతర్జాతీయ అడిషనల్ ట్రెజరర్ తెడ్ల జవహర్‌బాబు పిలుపునిచ్చారు. గరిడేపల్లి లోని సాయిబాబ దేవాలయ ప్రాంగణంలో వాసవి,వనిత క్లబ్ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం సోమవారం రాత్రి జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతు ఆది నుంచి ఆర్యవైశ్యులు సమాజసేవలో ముందుంటారని తెలిపారు. ఆర్యవైశ్యులలో కూడా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు లక్షల మంది ఉన్నారని తెలిపారు. ఆర్యవైశ్యులతో పాటు సమాజంలోని నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి అవసరమైన సేవలను ఉచితంగా అందించే లక్ష్యంతో వాసవి,వనిత క్లబ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతర్జాతీయంగా 18వందల క్లబ్‌లతో లక్ష మంది సభ్యులతో వాసవి క్లబ్ సేవలందిస్తున్నట్లు తెలిపారు. సమాజసేవే లక్ష్యంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతికి చేయూతనందించేందుకు వాసవిక్లబ్ శాఖలుగా విస్తరించి లక్షలాది మంది సభ్యులతో ప్రతి ఏడాది వేల కోట్ల రూపాయలతో సేవా కార్యక్రమాలను అందిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ఉత్తమ సేవలు అందించి రాష్ట్రపతి నుంచి ఉత్తమ సేవా అవార్డును అందుకున్న ఘనత వాసవి క్లబ్‌కే దక్కిందన్నారు. సమాజంలో ఆర్యవైశ్యులకే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో గ్రామాల్లో ఆర్యవైశ్యుల సంఖ్య బాగానే ఉండేదని, ప్రస్తుతం గ్రామాల నుంచి అధికంగా వ్యాపారాల అవసరాలకోసం పట్టణాలకు వలస వెళ్లటంతో గ్రామాల్లో ఆర్యవైశ్యుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందన్నారు. అయినప్పటికి గ్రామాల్లో ఉన్న కొద్దిమంది ఆర్యవైశ్యులు సంఘటితంగా ముందుకొచ్చి వాసవిక్లబ్‌లను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు అందించాలని ఆయన కోరారు. నైపుణ్యం గల విద్యార్థుల చదువుకోసం, పాఠశాలలో తాగునీటి అవసరాలు, మహిళల స్వయం ఉపాధికోసం, చిరు వ్యాపారాలకోసం నిధులు అందిస్తున్నామని, సమాజ అభివృద్ధికోసం పాటుపడే సామాజిక,రాజకీయ,ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలలో ఉన్నవారిని గుర్తించి వారిని సంప్రదాయబద్ధమైన గౌరవాన్ని పొందేవిధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సేవలు అందించేందుకు ముందుకొచ్చిన వాసవి,వనిత క్లబ్‌లకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కోరారు. మొదట గరిడేపల్లి మండల వాసవిక్లబ్, వనితాక్లబ్ నూతన కార్యవర్గంతో ప్రమాణాస్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి క్లబ్ అధ్యక్షులుగా గెల్లి సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఇల్లింద్ర సురేష్,కోశాధికారిగా ఈగ వెంకటేశ్వర్లు, వనితాక్లబ్ అధ్యక్షురాలుగా పోలిశెట్టి ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఇల్లింద్ర కల్పన, కోశాధికారిగా గెల్లి పుష్పలతలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ గవర్నర్ రాచర్ల కమాలకర్, వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, ఛైర్ పర్సన్స్ వీరవెల్లి పద్మావతి, కొత్తా లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, మండల ఆర్యవైశ్య నాయకులు పోలిశెట్టి అంజయ్య, తొడుపునూరి కృష్ణమూర్తి, పోలిశెట్టి పెద్దబాబు, శ్రీరంగం ప్రసాద్, రత్నాకర్, మాజి వనితా క్లబ్ అధ్యక్షురాలు శ్రీరంగం కవిత, బొడ్ల హనుమంతరావు, నర్సింహారావు, కృష్ణమూర్తితో పాటు వివిధ గ్రామాలకు చెందిన ఆర్యవైశ్యసంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.




## పోలీస్ స్టేషన్ ఎదుట
# రైతు ఆత్మహత్యాయత్నం




**నిడమనూరు, జూన్ 18, ప్రభాతవార్త:** భూతగాదాలను పరిష్కరించడం లేదని తుంగతుర్తి వెంకటాచారి అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాత్నానికి ప్రయత్నించిన సంఘటన నిడమనూరు మండల పోలీస్ స్టేషన్ ఎదుట మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాచారి అతని తమ్ముడు ధనుంజయచారి మధ్య గత కొంతకాలంగా భూతగాదాల విషయంలో ఘర్షణలు జరిగి కేసులు నమోదయ్యాయి. ఈ నెల 13వ తేదిన ధర్మాపురం గ్రామానికి చెందిన కాసోజు కనకాచారి, వాళ్ల ఐదుగురు అన్నదమ్ముల పొత్తులో ఉన్న 9 ఎకరాల భూమిలో వెంకటాచారి అర్థరాత్రి ట్రాక్టర్‌ని తీసుకపోయి వేసిన పత్తిని నాశనం చేసి రెండు వందల కడీలు విరగొట్టారని కనకాచారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో వెంకటాచారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయమై ఇరువర్గాల పెద్ద మనుషుల సమక్షంలో సమస్యను పరిష్కరించుకున్నారనే విషయం తెలిసినట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా వెంకటాచారి తమ్ముడు ధనుంజయచారి మధ్య భూతగాదాల విషయమై కోర్టు నడుస్తున్నందున ఈ సమస్య కూడా పరిష్కారం కాలేదని మనస్థాపానికి గురై బస్టాండ్ సమీపంలో మందు తాగి పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి మళ్లీ పురుగుల మందు తాగే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకొని అతనిని వెంటనే అంబులెన్స్‌లో మిర్యాలగూడ ఏరియా అస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా పాలన వెబ్‌సైట్‌లో గల్లంతవుతున్న వివరాలు













మొదటి పేజీ తరువాయి

ఉదాహరణకు గుండాల మండలంలోని తుర్కలాషాపురం గ్రామానికి చెందిన కొమ్ము ధనమ్మ అనే లబ్ధిదారురాలు తనకు గృహజ్యోతి పథకం కింద రాయితీ కల్పించాలని దరఖాస్తు చేసుకుంటే డాటా ఎంట్రీ సమయంలో డాటా ఆపరేటర్ పొంతన లేని నెంబర్ (1234567890)ను నమోదు చేసినప్పటికి సదరు నెంబర్ వాస్తవదే అయిందని సిస్టంలో కనిపిస్తుండడం గమనార్హం. సిస్టంలో పొందుపరిచిన తప్పుడు విద్యుత్ సర్వీస్ నెంబర్ సరి చేసుకోవడానికి మరోమారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకున్న ప్రయోజనం లేకుండా పోయింది. నూనెగూడెం గ్రామానికి చెందిన మారగాని యాదయ్య అనే లబ్ధిదారుడు ప్రజాపాలన దరఖాస్తుల్లో భాగంగా ప్రభుత్వం అందించే గ్యాస్, విద్యుత్ రాయితీ, ప్రయోజనాలు కల్పించడంతో పాటు ఇతర స్కీములు తమకు వర్తింపజేయాలని కోరుతూ ప్రజాపాలన దరఖాస్తు నెంబర్ 1/64 ద్వారా అధికారులకు అర్జీ ఇచ్చారు. విద్యుత్ గ్యాస్ రాయితీ అందకపోవడంతో సదరు బాధితురాలు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ సెంటర్‌ను సందర్శిస్తే అసలు మీరు దరఖాస్తు చేసుకోలేదంటూ తెల్పి చెప్పడంతో తీవ్ర గందరగోళానికి గురయ్యారు. వాస్తవంగా క్షేత్రస్థాయిలో అధికారులు చేసిన తప్పిదాలకు అమాయక ప్రజలు నిత్యం కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సిన దుస్థితి నెలకొన్నా స్పష్టతనివ్వాల్సిన సంబందిత అధికారులు సైతం సరైన సమాధానం చెప్పకుండా దాటవేసే దోరణి అవలంభిస్తుండడంతో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న కష్టాలు అన్ని ఇన్ని కావు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిసెంబర్ 27 నుంచి జనవరి 6 వరకు ఆరు గ్యారెంటీల స్కీంలో భాగంగా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఇందులో గృహ జ్యోతి కింద 2,03,412 మంది దరఖాస్తులు చేసుకున్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 2,09,899 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. ఆశయం ఎంతో మహోన్నతమైనప్పటికి అధికారుల అలసత్వంతో గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు అనేకమంది లబ్ధిదారులకు అందకుండా పోతున్నాయి. అనేకమంది లబ్ధిదారులు ఆధార్‌కార్డు, విద్యుత్ కనెక్షన్ బిల్లులతో పాటు రేషన్‌కార్డుల, గ్యాస్ కనెక్షన్లు పాస్ పుస్తకాల జిరాక్స్ ప్రతులతో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నారు. వాస్తవంగా ప్రజాపాలన దరఖాస్తుల్లో గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులను పొందాలని సంబంధిత దరఖాస్తు ఫామ్‌లో గల బాక్సుల్లో రైట్ మార్క్ పెట్టి కొంతమంది లబ్ధిదారులు సర్వీసు నెంబర్లు వేస్తే సదరు లబ్ధిదారులకు జీరో బిల్లు రాకుండా పోయింది. దీనికి ప్రధాన కారణం సదరు లబ్ధిదారుడు తన ఇంటి సర్వీసు నెంబర్ కాకుండా యూనిక్ నెంబర్ పేర్కొనకపోవడమే. కాగా అదే మహాలక్ష్మి పథకంలో సైతం రాయితీ గ్యాస్ కావాలనుకుంటే లబ్ధిదారులు సైతం సదరు దరఖాస్తు ఫామ్‌లో గల బాక్స్‌లో రైట్ మార్క్ చేసినప్పటికి, గ్యాస్‌బుక్‌లో గల కస్టమర్ నెంబర్ పొందుపరచినప్పటికి రాయితీ సబ్సీడీ పొందలేకపోతున్నారు. దీనికి ప్రధాన కారణం ఎల్పీజీ ఐటి నెంబర్ పొందుపరచకపోవడమేనని అధికారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించే అధికారులకు సరన అవగాహన కల్పించకపోవడంతో పాటు లబ్ధిదారులు ఏఏ వివరాలు దరఖాస్తుల్లో పొందుపరచాలో స్పష్టత ఇవ్వకపోవడంతో ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకంలో లబ్ధిపొందకుండా పోయామని, పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. దీనికి తోడు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల స్కీంలో ప్రయోజనం పొందే పథకాలు గల బాక్స్‌లో రైట్ గుర్తు పెట్టినప్పటికి కంప్యూటర్ ఆపరేటర్లు అనేకమంది లబ్ధిదారులు గ్యాస్, కరెంటు రాయితీ పథకానికి దరఖాస్తుల చేసుకోలేదన్నట్లుగా ఆన్‌లైన్‌లో తప్పుడు గణాంకాలు నమోదు చేయడంతో అనేక మంది లబ్ధిదారులు ప్రభుత్వం కల్పించే రాయితీలను పొందలేకపోతున్నారు. ఇదిలా ఉండగ మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలు అనేక చిత్రవిచిత్ర సంఘటనలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ప్రజాపాలన దరఖాస్తులు చేసుకున్న సందర్భంగా పొందుపరిచిన వివరాలను సరిచేసుకోవాలంటే ఖచ్చితంగా సెల్‌ఫోన్ నెంబర్లకు పొందుపరిచిన వివరాలను చేసుకోవాలంటే ఖచ్చితంగా సెల్‌ఫోన్ నెంబర్లకు వచ్చే ఓటీపీ నెంబర్ ఖచ్చితంగా చెప్పాల్సి ఉంటుంది. చదువు రాని నిరక్షరాస్యులు తన సెల్ ఫోన్ నెంబర్లకు వచ్చే ఓటీపీని చెప్పడానికి పడరాని పాట్లు పడుతున్నా కనికరం చూపే నాథుడే కరువయ్యారు. కాగా జిల్లాలో ప్రజా పాలనలో గృహజ్యోతి పథకం కోసం 2,09,131 దరఖాస్తులు రాగా అందులో 1,18,350 మందిని మాత్రమే 200 యూనిట్లలోపు ఉచిత కరెంటుకు అర్హులుగా అధికారులు గుర్తించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గతంలో నిర్వహించిన ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సరిచేయడానికి ఓటీపీతో సంబంధం లేకుండా మరోమారు ప్రభుత్వం మండలక కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల్లో సరి చేయడంతో పాటు నూతనంగా దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాల్లో అందించే రాయితీ సబ్సీడీ నిధులను జమ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జిల్లాలో పర్యటించిన ట్రైనీ కలెక్టర్లు



**భువనగిరి, ప్రభాతవార్త :** తెలంగాణ క్యాడర్‌కు చెందిన ఏడుగురు అసిస్టెంట్ కలెక్టర్లు ఎన్.ఉమా హారతి, అజ్మీరా సంకేత్‌కుమార్, గరిమా నరుల, అభిజ్ఞాన్ మాలవీయ, అజయ్‌యాదవ్, మృణాల్ శ్రేష్ఠ, ఐఈఎస్ఎస్‌డీ మనోజ్ (ఐఎఎస్ -2023 బ్యాచ్) తెలంగాణ దర్శనిలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని భువనగిరి కోటను సందర్శించి విశేషాలను తెలుసుకున్నారు. అనంతరం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి స్వామి వారిని దర్శించుకున్నారు. తదుపరి కొలనుపాకలోని జైనదేవాలయం, సోమేశ్వరాలయంను సందర్శించారు. వారి వెంట స్టేట్ నోడల్ అధికారి పెద్దబోయిన శ్రీనివాస్, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జే.సురేష్, ఆలేరు తహసిల్దార్ శ్రీనివాస్, టూరిజం డిపార్టుమెంట్ గైడ్ వినోద్ వెంట ఉన్నారు.



## అంకితభావంతో జిల్లా అభివృద్ధికి కృషి : పూర్వ కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



**ప్రభాతవార్త, సూర్యాపేట:** క్రమశిక్షణ, అంకితభావంతో జిల్లా అభివృద్ధికి కృషి చేశానని వీడ్కోలు అభినందన సమావేశంలో పూర్వ జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో పూర్వ జిల్లా కలెక్టర్ వీడ్కోలు, నూతన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌కు స్వాగత కార్యక్రమం ఘనంగా ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉద్యోగంలో బదిలీ, పదోన్నతులు, రిటైర్ మెంట్ సాధారణంగా భావించాలని, విధుల్లో క్రమశిక్షణ, అంకితాభావంతో పని చేసి మన్ననలు పొందడం గర్వంగా ఉందని చెప్పారు. బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మహబూబ్ నగర్‌లో కలిసి పని చేశామని, అలాగే జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మంచి సేవాలందించారని ఈ సందర్భంగా అన్నారు.

### జిల్లాను అభివృద్ధిలో అగ్రగామీగా నిలిపేందుకు సమిష్టి కృషి
### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ.. సమిష్టి కృషితో జిల్లా అభివృద్ధి సాధ్యమని, ఆ దిశగా అన్ని శాఖలు సమిష్టిగా కృసి చేజి జిల్లాను రాష్ట్రంలో అగ్రగామీగా ముందుంచడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయడం జరుగుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్‌లో కలిసి పచేసామని, బదిలీపై వెళ్తున్న పూర్వ కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ జిల్లాపై ప్రతి అంశంలో ఎంతో పట్టు ఉన్నదని, ఎంతో అనుభవశాలి, వారి సేవలను ఎప్పటికి వినియోగించుకుంటామని సూర్యాపేట బాధ్యతలు తీసుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు ఎస్పి నాగేశ్వరరావు, సీఈఓ అప్పారావు, డిఆర్డీఓ మధుసూదన రాజు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఈఓ సతీష్ కుమార్, ఆర్‌డిఓలు శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాస్, సూర్యనారాయణ, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జీడయ్యయాదవ్

*మిర్యాలగూడ, జూన్ 18 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలో నడుస్తున్న ఫిట్‌నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘం నాయకులు మిర్యాలగూడ మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ వీరస్వామికి మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగాబిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమడుతున్న విద్య సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాత బస్సులను కొనుగోలు చేసి వాటికి రంగులువేసి ఫిట్‌నెస్ లేకున్నా ఫిట్‌నెస్ బస్సులుగా చూపిస్తూ బస్సుల్లో విద్యార్థులను స్కూళ్లలోకి తీసుకెళ్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. తక్షణమేఎంవిఐ అన్ని ప్రైవేట్ పాఠశాలలలో స్పెషల్



డ్రైవ్ నిర్వహించి ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అయన వెంటతాళ్లపల్లి సురేష్, బట్టు శ్రీకాంత్‌మాదిగ, మహమ్మద్ గౌస్, విద్యార్థి సంఘం నాయకులు నాగరాజు, సురేష్, గోపి, శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో

# సేవా కార్యక్రమాల్లో అందరూ పాలుపంచుకోవాలి

## మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ నరేష్‌కుమార్

*మిర్యాలగూడ, జూన్ 18 ప్రభాతవార్త*

సామాజహితం కోరే ప్రతి ఒక్కరూ కానిస్టేబుల్ అరుణను స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ క్రైగూరి నరేష్‌కుమార్ అన్నారు. మంగళవారం వృత్తి ధర్మంతో పాటు సామాజిక సేవలో కూడా తానుముందుంటానని చాటుకున్నారు...కానిస్టేబుల్ అరుణ...వివరాల్లోకి వెళ్లితే..మిర్యాలగూడ గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బొమ్మనబోయిన అరుణ-కోటేష్ దంపతుల ద్వితీయ కుమారుడు అర్యన్‌యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగామిర్యాలగూడ మండలం అవంతీపురంలోని వృద్ధాశ్రమంలో వృద్దులకు మిఠాయిలు పంచి మహాఅన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్నినిర్వహించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ భగవంతుడు ఇచ్చిన మానవజీవితాన్ని సార్ధకత చేసుకునేందుకు తమ కుటుంబాన్ని పోషించుకొని సంతృప్తితో జీవిచడంతో



పాటు పలువురికి సేవచేయాలన్నే సంకల్పంతో సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గోపమ్మ, కానిస్టేబుళ్లు ఉషా, సౌమిక, రమణ, ఏడుకొండల్‌నిర్వాహకులు మోహన్‌రెడ్డి, విజయ, నాగమ్మ, కోటయ్య, శిరీషా, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ అవకతవకలపై సుప్రీం ప్రత్యేక బృందం దర్యాప్తు చేయాలి

*నేరేడుచర్ల జూన్ 18 ప్రభాతవార్త*

నీట్‌లో జరిగిన అవకతవకల వ్యవహారంపై సుప్రీంకోర్టు బృందంతో ప్రత్యేక దర్యాప్తు జరిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు, తెలంగాణ వ్య.కా.సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్‌తో కలిసి మాట్లాడుతూ నీట్ పరీక్షను సమర్ధవంతంగా నిర్వహించేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాలలోని అఖిలపక్ష బృందాలతో సమావేశాలు నిర్వహించి జాతీయ స్థాయిలో విద్యార్ది సంఘాల సూచనలు, సలహా మేరకు పరీక్ష నిర్వహిం చాలని, నీట్ లీకేజీపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరారు. గతంలో అధికారంలో ఉన్న యుపిఏ ప్రభుత ్వంపై ఈ ని ందలు మోపేందుకు ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, కానీ యుపీఏ ప్రభుతా ్వనికి ఎలాంటి సంబంధం లేదని ఇది ఏ ఒక్క రాష్ట్రానికో పరిమితం కాలేదని దేశవ్యాప్తంగా ఈ పరీక్ష



నిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయని, సిబిఐతో దర్యాప్తు జరిపితే అధికారులు కాపాడే అవకాశాలు ఉన్నాయని అందుకే సుప్రీంకోర్టు ఏరా ్పటు చేసే స్వత ంత్ర దర్యాప్తు బృందం లేదా ప్రభుత ్వంతో సంబంధం లేని నిపుణులతో దర్యాప్తు జరిపించాలని ఆయన కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*మేళ్లచెరువు జూన్ 18 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అ న్ని గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మంచినీటి సరఫరా పథకంలో పైపుల లీకేజీ వల్ల కలుషితమైన నీరు వచ్చే అవకాశం ఉన్నందున లీకేజీ పైపులు గుర్తించి మర మ్మతులు చేసి శుభ్రమైన మంచీనీటిని సరపరా చేయాలని కోరారు. అన్ని గ్రామాలో ్ల మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా క్లోరినేషన్ ద్వారా శుభ్రపరచాలని, పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, మురికి కాలువల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని, చెత్త కుప్పలు తొలగించాలని. డెంగ్యు, మలే రియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే దోమలను నివారించాలని, దోమల నివారణ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ము ఖ్యంగా అన్ని వీధుల్లో, మురికి కాలువల్లో పరిశుభ్రతకు, ఇండ్లలో, ఇంటి పరిసరాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వర్షాకాలంలో తీసుకోవలసిన అన్ని జాగ్రత్తలను తీసుకోవాలని, ఈ సమా వేశంలో ఎంపిడివో అజ్గర్ అలీ, పలు శాఖల అధికారులు, ఎంపిటిసిలు

## నేడు మంత్రి ఉత్తమ్‌చే చిల్లేపల్లి- సోమారం రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన

*నేరేడుచర్ల జూన్ 18 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి - సోమారం రహదారికి రూ.20 కోట్లతో చేపట్టనున్న విస్తరణ పనులకు ఈనెల 19న బుధవారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మ ంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. మండలంలో వివిధ గ్రామాలకు వెళ్లే ఈ రహదారికి డబల్ రోడ్డు విస్తరణ పనులు పూర్తయితే వాహన చోదకులకు, ప్రయాణీకులకు, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం ఏర్పడుతుంది. మండలంలో ఒక వైపున ఉన్న అత్యదిక గ్రామాల ప్రజలుఈ రహదారి గుండానే ప్రయాణిస్తుంటారు. మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తుండగా, మరోవైపు మండల కా ంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా సన్నాహాలు చేస్తున్నారు.

## మిర్యాలగూడ వార్త

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

*మిర్యాలగూడ, జూన్ 18 ప్రభాతవార్త*



అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లకు, అయాలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనిఎఐటియుసి నియోజకవర్గ నాయకులు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పట్టణంలోని అంగన్‌వాడీ కార్యాలయంలో సిడిపిఓమమతకు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో హక్కుల కోసం24 రోజులు దీక్ష చేసిన అంగన్‌వాడీ కార్యకర్తలకు వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. రిటైర్‌మెంట్ బెనిషిట్ కింద టీచర్లకు రూ.10లక్షలు,అయాలకు రూ.5లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బైరెడ్డి రాణి, వనజ, సునిత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*త్రిపురారం,18జూన్,ప్రభాతవార్త :*



మండల కేంద్రానికి చెందిన నగిరిశీను(ఆర్ఎంపి) మంగళవారం అనా రోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని స్థానిక తాజా మాజి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి పరా మ ర్శి ం చా ర ు. ఈ స ం ద ర్భ ం గా మృ తదేహంపై పూల వ ాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .అన ంతరం మృతుని కు టు ంబానికి దహన సంస్కారాల నిమిత్తం రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజ ేశారు.ఆయన వెంట నగిరి లింగయ్య,మేస్త్రి వెంకన్న,నగిరి శ్రీను తదితరులు ఉన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

*త్రిపురారం,18జూన్,ప్రభాతవార్త :*

మండలపరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 20న ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఇన్చార్జ్ ఎంపిడివో విజయకుమారి తెలిపారు.మంగళవారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ ఈ సమావేశానికి గౌరవ సభ్యులు,వివిద శాఖల మండల స్థాయి అధికారులు నిర్ణీత సమయ ానికి హాజరు కావాలన్నారు.ఆమె వెంట ఇంచార్జ్ ఎంపివో కోడిరెక్క రాజేందర్ ఉన్నారు.

# నేడు మేడారంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నేరేడుచర్ల జూన్ 18 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో ఈనెల 19న బుధవారం చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమంలో బాగంగా ఉదయం 8గం.లనుండి 10గం.ల వరకువిద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ తెలిపారు.

# ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే సిపిఎం అక్కడ ఉంటుంది

పెన్‌పహాడ్,18జూన్,ప్రభాతవార్త :

ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే సిపిఎం పార్టీ అక్కడ ఉంటుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని సత్యగార్డెన్‌ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిందని, అందుకే ఈ సారి జరిగిన ఎన్నికల్లో ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారని అనా న్నరు.



దేశంలో కులాలు,మతాల పేరుతో బిజెపి విభజించి పరిపాలన సా గిసు ందన్నారు.400పైగా సీట్లు వస్తు రాజ్యాంగాన్ని మారుస్తామని అభ్యుదయ భావ ప్రకటన చేసి స్వేఛ్ఛ లేకుండా చేసిందని తెలిపారు.యువతకు 2కోట్ల ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిందని,ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోబోమని.ప్రజా పోరాటాలు,ఉధ్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయండంలోమూడు మాత్రమే అమలు చేశారని,ఇచ్చిన అన్నిహామీలు అమలు చేయాలన్నారు. రైతులకు ఒకేసారి 2లక్షల రుణమాఫి చేసి నూతన రుణాలు ఇవ్వాలని,పెండింగ్‌లో ఉన్న 6కోట్ల ఫీజ్ రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరాం ు.ఆగిన సంఘటిత, అసం ఘటి త కార్మికుల వేతనాలు అందించ ాల ని,మ హి ళలకు అందించిన 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు.నేడు రేపు మండల కేం దంలో జరిగే జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయ వంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి,జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు నెమ్మాది వెం కటేశ్వర్లు,చెరుకు ఏకలక్ష్మి,మండల కార్యదర్శి రణపంగ కృష్ణ,జిల్లా కమిటి సభ్యులు దానియాకుల శ్రీకాంత్‌వర్మ,విరబోయిన రవి,గుంజ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వరిపంట సాగులో మెలకువలపై అవగాహన

పెన్‌పహాడ్,18జూన్,ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు నేస్తం వీడియోకాన్ఫరెన్స్ కార్యక్రమం మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులోభాగంగా వానాకాలంలో వరిపంట మెలకువల గురించి డాక్టర్ ఎల్. కృష్ణ ప్రధాన శాస్త్రవేత్త (వరి) వివరించారు.అదేవిదంగా డాక్టర్ నగేష్ కుమార్ ప్రధాన శాస్త్రవేత్త మొక్కజొన్న పంటలో మెలకువల గురించి వివరించడం జరిగింది.ఆర్గానిక్ వరి వ్యవసాయంలోఐసిఎఆర్ అవార్డు గ్రహీత రైతు లావణ్య నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి వారియొక్క అనుభవాలను తెలియజేశారు.అనంతరం సంగారెడ్డి జిల్లాకు చెందిన జి.జనార్ధన్ అనే రైతు వరిసాగులో వారి అనుభవాలను గురించి చెప్పారు.ఈ కార్యక్రమంలో రైతులు శాస్త్రవేత్తల సూచనలు ,సలహాలు పాటించి అధిక దిగుబడులు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్‌రెడ్డి,మండల వ్యవసాయ అధికారి బి.కృష్ణసందీప్,క్లస్టర్ ఏఈ ఓ డి.సంధ్య, సూర్యాపేట డివిజన్ వ్యవసాయ



అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు ఎర్రంశెట్టి మురళి, దరావత్ నగేష్, రంగినేని శంకరయ్య, రమేష్,భూక్య లాలు,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికై నూతన విధానం

## -తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట:

జర్నలిస్టుల సంక్షేమం కోసం త్వరలో నూతన విధానం రూపొందిస్తున్నామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. మంగళవారం ఖమ్మంలో జరుగుతున్న టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర మహాసభలకు వెళుతున్న సందర్భంగా మీడియా అకాడీమ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డిని సూర్యాపేటలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి స త్య నారాయణలకు సూర్యాపేట జం ్నలిస్టులు పూల బొకేలు, శా లువాలతో సన్మానించి ఘన స్వాగతం ఈ సందర్భంగా మీడ ియా అకాడమీ చైర్మన్ శ్రీని వాసరెడ్డి విలేకరులతో మా ట్లాడారు.



జర్నలిస్టులు ఎదు ర్కొంటున్న ప్రధాన సమస్యలైన ఇల్లు, ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్లు విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం పట్ల తమ సమస్యలు పరిష్కారం అవుతాయని జర్నలిస్టులలో ఒక రకమైన నమ్మకం, విశ్వాసం ఏర్పడ్డాయని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి శాసనసభ వ్యవహారాలు, ఓటు ఆన్ అకౌంట్, తదుపరి లోక్సభ ఎలక్షన్లు వరుసగా రావడంతో పరిపాలనపై దృష్టి కేంద్రీకరించే విషయం కొంత ఆలస్యమైందని తెలిపారు. అయితే రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో చర్చించడం జరిగిందని, మీడియా అకాడమీ చైర్మన్‌గా తాను, సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్‌రెడ్డితో చర్చించి జర్నలిస్టుల సంక్షేమం కోసం విధి, విధానాలు రూపొందిస్తే వెంటనే సంతకం చేసి అమలు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో జర్నలిస్టులలో ఈ ప్రభుత్వం పట్ల సానుకూల భావనలు ఏర్పడ్డాయని వెల్లడించారు. హెల్త్ కార్డుల విషయంలో ఏర్పడ్డ సమస్యలన్నింటినీ త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో 24 వేల అక్రిడిటేషన్లు కలిగి ఉన్నామని వివరించారు. అనర్హులకు అక్రిడిటేషన్లు అందకుండా ఒక క్రీమ్ లైన్ ఏర్పాటు చేస్తామని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు తప్పకుండా అక్రిడిటేషన్ వచ్చేలా చేస్తామని చెప్పారు. ఇటీవల రంగారెడ్డి జిల్లాలో జరిగిన కుటుంబం ఆత్మహత్య విష య ంలో జర్నలిస్టుల బ్లాక్ మెయిల్ కారణంగా జర్నలిస్టుల వృత్తికి మచ్చ ఏర్పడిందని, ఇలాంటి విషయాలు పున రావృతం కాకుండా కఠిన చర్యలు తీసు కుంటామని హెచ ్చరించ ారు. అనర్హులు అక్రిడిటేషన్ పొందడం వల్ల జర్నలిజం వృత్తి, వ్యక్తి త్వము మసక బారే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెలతో ముగుస్తున్న అక్రిడిటేషన్ల గడువును మరో మూడు నెలలు పెంచి ఈ లోపుగా కొత్త అక్రిడిటేషన్ల విషయంలో మిస్ యూజ్ కాకుండా కసరత్తు ప్రారంభిస్తామని శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూనిన్ హర్యానా, బీహార్ రాష్ట్రాల అధ్యక్షులు, హైదరబాద్ ప్రెస్ క్లబ్ కోశాధికారి రాజేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయకుమార్, నాగరాజు, రామకృష్ణ, హరి, జర్నలిస్టులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

# వాయిదాపడ్డ సర్వసభ్య సమావేశం

పెన్‌పహాడ్,18జూన్,ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మంగళవారం నిర్వహించవలసిన సర్వసభ్య సమావేశం వాయిదాపడినట్లు ఎంపిపి నెమ్మాది భిక్షం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశానికి కేవలం గాజుల మల్కాపురం,చీదెళ్ల ,భక్తాలపురం గ్రామాల ముగ్గురు ఎంపిటిసిలు హాజరయ్యారని దీంతో ఎంపిటిసిల ఫోరం పూర్తి కాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు తెలిపారు.తిరిగి ఈ సమావేశాన్ని మరల ఎప్పుడు నిర్వహించేది ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు సమాచారం అందిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన

ప్రభాతవార్త, సూర్యాపేట:




మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారు స్థానిక సూర్యాపేట పట్టణంలో గల మాంగళ్య షాపింగ్ మాల్ నందు పని ప్రదేశంలో లైంగిక వేధింపులు నిరోధ చట్టంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మహిళా సధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ.. మాల్ నందు పనిచేస్తున్న మహిళలకు పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధ చట్టం యొక్క ప్రాముఖ్యత తెలియజేస్తూ పదిమందికి మించి పనిచేస్తున్న ప్రతి ప్రదేశంలో ఏర్పాటు చేయవలసిన అంతర్గత ఫిర్యాదుల కమిటీ(ఐసీసీ) ఏర్పాటు గురించి, స్థానిక ఫిర్యాదుల కిమటీ(ఎల్‌సీసీ) యొక్క అవశ్యకత దాని యొక్క పరిధిని తెలియచేయడం జరిగింది. అదేవిధంగా ఆ కమిటీల పనితీరుని వివరించడం జరిగింది. టోల్ ఫ్రీ నెంబర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాంగళ్య షాపింగ్ మాల్ మేనేజర్ రవి, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రేవతి వినోద్, ఫైనాన్సి యల్ లిటరసి తేజస్విని, షాపింగ్ మాల్ మేనేజర్ 2 సౌరాబ్, షాపింగ్ మాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో లక్ష లక్ష్మీ గణపతి హోమం

## -21 నుండి 5 రోజులపాటు సాంప్రదాయంగా కొనసాగింపు



*రాజాపేట ప్రభాతవార్త:*

లక్ష్మీ గణపతి ఉపాసకులు బ్రహ్మశ్రీ త్రిగుళ్ళ శ్రీనివాస శర్మచే పాంచాహ్నిక దీక్షతో లక్ష లక్ష్మీ గణపతి హవనము మండల కేంద్రమైన రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఐదు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టు, అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం విలేకరులకు వివరాలు చెబుతూ ఆలయ శాశ్వత అధ్యక్షులు నంగునూరు చంద్రశేకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతున్నట్లు వివరించారు. బ్రహ్మాది దేవతలు ఎల్లరు సకల కార్యక్రమముల ప్రారంభమునకు ముందు ఏ దేవుని పూజించి కృతార్థులు కాగలిగినారో అట్టి గజవదనుని అనుగ్రహము వలన మనమందరం చేయు సకల కార్యక్రమములు నిర్విఘ్నముగా కొనసాగి ఐశ్వర్య సిద్ధి కలగాలని సకలజనులు సుఖశాంతులతో వర్ధిల్లాలి అనే సత్సంకల్పంతో లోకకళాన్యణాతార్ధం సకల దేవతా నిలయం అయిన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో పాంచాహ్నిక దీక్షతో లక్ష లక్ష లక్ష్మీ గణపతి హవనము చేయు సంకల్పించినట్లు తెలిపారు. భక్త మహాశయులు ఇటువంటి కార్యక్రమంలో పాల్గొని తను ధన మనములను అర్పించి స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈనెల 21వ తేదీ జ్యేష్ఠ శుద్ధ చతుర్ధశి శుక్రవారం నుండి 25వ తేదీ జేష్ట బహుళ చవితి(సంకష్టహర చతుర్థి) మంగళవారం వరకు జరుగుతుందని వివరించారు. 21న శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచము, రుత్విగ్వరణము, కలశ స్థాపన, గణపతి మూల విగ్రహానికి పంచామృత అభిషేకములు, అగ్ని ప్రతిష్ట, ఆవాహిత దేవత హవనము, లక్ష్మీ గణపతి మూల మంత్ర హవనములు సాయంత్రం 6 గంటల నుండి ప్రదోషకాల పూజ తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు. 25న మంగళవారం సంకష్టహర చతుర్థి ఉదయం 6 గంటల నుండి మూలమంత్ర హవనములు, మధ్యాహ్నము 12 గంటలకు మహా పూర్ణాహుతి కలశోద్వాసన మహదాశీర్వచనం తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు సంకష్టహర చతుర్థి ప్రదోషకాల పూజ మంగళహారతి మంత్ర పుష్పములు తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందని భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. దాతల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీలో భువనగిరి వాసులకు చోటు

## -సభ్యులుగా లావుడియ రాజు, చింతల శివ, కుకుట్ల శివాని ఎన్నిక



*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లినరీలో యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ నుండి లావుడియ రాజు, చింతల శివ, కుకుట్ల శివాని రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నందుకు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ రానున్న రోజుల్లో విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతామని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ కోసం, జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం పోరాడుదామని, ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠినమైన చర్యలు తీసుకునే విధంగా, పరిమిషన్ లేకుండా అడ్మిషన్ ప్రారంభిస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలపై చర్యలు తీసుకుని, మూసివేసే విధంగా, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు అయ్యే విధంగా, పెంచిన మిస్ కాస్మొటిక్ చార్జిల జీవోను వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

*కొత్తగూడెం సింగరేణి, జూన్18 - ప్రభాతవార్త:*



మహిళలు వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధను చూపాలని వైద్యులు సూచించారు. సింగరేణి ప్రధాన వైద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెం కేసీవోఏ క్లబ్‌లో ఉమెన్ హెల్త్ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సింగరేణి లేడీస్‌క్లబ్ అధ్యక్షులు డి.హరిణి సత్యనారాయణ రావు, ఏఈఎంవో విక్టర్ వందనం, డీజీఎం (ఐటీ) హరిశంకర్, డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వైద్యులు ఇచ్చే ముందస్తు సూచనలను పాటిస్తే అనారోగ్యం బారిన పడే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయన్నారు. మహిళల ఆరోగ్య ప్రభావం కుటుంబం, సమాజంపై ఉంటుందన్నారు. అనంతరం హైదరాబాద్ ప్రతిమ హాస్పిటల్ వైద్యులు కె.శ్రీదేవి మహిళలు ఆరోగ్యం సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహనను కల్పించారు. 70 మంది మహిళలకు వైద్యపరీక్షలను నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆస్పత్రి గైనకాలజిస్టు మాలతి, సీనియర్ పీఓ ఎం.శ్రీనివాస్, లేడీస్‌క్లబ్ కార్యదర్శి జానకి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## దూది వెంకటాపురం గ్రామంలో నక్కిర్తి కనకరాజు సాయం

*రాజాపేట, ప్రభాతవార్త :*



రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన దగ్గుల సాయిలు అనారోగ్యంతో ఇటీవల మరణించగా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5వేలు నక్కిర్తి కనకరాజు మంగళవారం అందజేశారు. కుటుంబాన్ని పరామర్శించి మానసిక ధైర్యాన్ని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కుటుంబసభ్యులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## డీఎంహెచ్‌వో, డీసీహెచ్ఎస్‌లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

*పాల్వంచ, జూన్ 18 - ప్రభాతవార్త:*

నిబంధనలకు విరుద్ధంగా అక్రమ పద్ధతిలో బాధ్యతలు చేపట్టి అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డీఎంహెచ్‌వో శిరీష, డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబులపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కోరారు.

# యాద్రాద్రి భువనగిరి వార్త

## బొందుగులలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం బొందుగుల ఉన్నత పాఠశాలలో 2009-2010 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు సోమవారం ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. గురువులతో కలిసి పాఠశాల ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించి గురువులను సన్మానించుకున్నారు. కలిసి భోజనం చేశారు.

## రఘునాధపురంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం రఘునాధపురం ఉన్నత పాఠశాల 1978-79



ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు విజయ నేర్పిన గురువులతో గడిపి విద్యార్థి దశలో తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువులను ఘనంగా సత్కరించి ఆశీర్వాదం పొందారు. విద్య నేర్పిన గురువులు దైవంతో సమానమని, వారి వల్లే క్రమశిక్షణ చదువు అలవాడిందని అన్నారు. పూర్వ విద్యార్థుల వృత్తి జీవన విధానం గురువులకు తెలియజేశారు. సామూహికంగా భోజనాలు చేసి సంతోషంగా గడిపారు. 1978-79 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులకు విద్య నేర్పిన గురువులు కల్లూరి బాల్ రెడ్డి, వంచ ఉపేందర్ రెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కల్లూరి వెంకట్ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కల్లూరి వెంకట్ రమణారెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు.

## సమ్మన్న మాదిగ జన్మదిన వేడుకలు

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం ఎంఈఎఫ్ నాయకులు పెద్దోళ్ళ సమ్మయ్య 36వ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. శాలువాతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఇంజ మహేష్, ఎంఆర్పిఎస్ మండల నాయకులు రామ్ గొల్ల శ్రీనివాస్, ఎంఎస్ఎఫ్ మండల నాయకులు కోయ బాలరాజ్, డప్పు చిన్న, వరిమడ్ల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



## క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకం

*హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 18 (ప్రభాతవార్త)*

హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామివారికి మంగళవారం పంచామృతాభిషేకాలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కోదాటి వెంకట రమణారావు, ఝాన్సీ రాణి దంపతులు, బాలెబోయిన వెంకటరత్నం, ధనలక్ష్మి దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకట చలపతి, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి జూన్ 18 (ప్రభాతవార్త)*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమ ంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభా చార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వేతనాలు ఇవ్వాలని వినతి

*చంద్రుగొండ, జూన్ 18 - ప్రభాతవార్త:*



ప్రతీ నెలా వేతనాలు సకాలంలో ఇవ్వాలని అంగన్‌వాడీ వర్కర్లు ఆధ్వర్యంలో మంళవారం ఐసీడీఎస్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతీ నెల 14వ తేదీన వేతనాలు ఇచ్చారని, ప్రస్తుతం రెండు నెలలు గడుస్తున్నా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నామని అంగన్‌వాడీ వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా భారతి, ఇనపనూరి రమాదేవి, సుభాషిని, గోపమ్మ, శోభారాణి, అనిత, వరలక్ష్మీ, జానకీలు పాల్గొన్నారు.

## బదిలీలు పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలి

*చంద్రుగొండ, జూన్ 18 - ప్రభాతవార్త:*



గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ప్రభుత్వం వెంటనే చేపట్టాలని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనావత్ శంకర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఇస్లావత్ వీరన్న నాయక్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ.... ఉన్నతాధికారుల నిర్లక్ష్యం నిర్లిప్తత కారణంగానే ప్రక్రియ మార్గదర్శకాల విడుదలలో జాపనయం జరుగుతుందని వారు ఆరోపించారు. అధికారులు సత్వర చర్యలు తీసుకొని బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### - జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 18 - ప్రభాతవార్త:*



ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు అన్నారు. మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. బడిబాటలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాటశాలలను తీరినదిద్దుతున్నారని, అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాటశాలల్లో తమ పిల్లలను చేర్పించి అధిక ఫీజుల బారి నుంచి రక్షణ పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మేకల జ్యోతిరాణి, ఎంఈవో జుంకీలాల్, టీచర్ శౌరి ఇన్నయ్య, నోట్ పుస్తకాల దాత నాగరాజు, ప్రమీల దంపతులు, లగడపాటి రమేష్, నూరి మెహరున్నీసా, ఖాసీం, లోగాని శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా భోధన ఉపయోగించుకోవాలి

*మేళ్లచెరువు జూన్ 18 (ప్రభాతవార్త)*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం జరిగిన బడి బాట కార్యక్రమాల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాల్లో ఎంఈవో భూక్యా సైదానాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నతమైన విద్యార్హత గల ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యా భోధన అందిస్తున్నామని, ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఉచితంగా ఏకరూప స్కూల్ దుస్తులు విద్యార్థులందరికీ అందజేస్తున్నామని, పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, విశాలమైన, పరిశుభ్రమైన క్రీడా ప్రాంగణాల్లో మంచి క్రీడలకు శిక్షణ ఇస్తున్నామని ఈ సౌకర్యాలన్నీ విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. నేటి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులు మీకు తెలిసిన విద్యార్థులందరినీ చేర్పించేందుకు చర్య తీసుకోవాలని, గ్రామంలో ని ప్రజలంతా ప్రభుత్వ పాఠశాలల్లోని సౌకర్యాలను ఉపయోగించుకునేందుకు విద్యార్థులను ప్రోత్సహి ంచాలని, గ్రామాల్లోని ప్రజలంతా విద్యార్థులను ప్రోత్సహించి ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, పాఠశాలల కమిటీల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు

## రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్మకం చేయాలి

*మేళ్లచెరువు జూన్ 18 (ప్రభాతవార్త)*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం జరిగిన మండల స్థాయి విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణముల యజమానుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులకు నా ణ్యమైన విత్తనాలను, నాణ్యమైన ఎరువులను అమ్మకం చేయాలని, ప్రతి రైతుకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని కోరారు. దుకాణాలలో స్టాక్ రిజిస్టర్లు, నిల్వ తెలిపే బోర్డులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఉండాలని అన్నారు. పంట దిగుబడులన్నీ విత్తనాలపై ఆధారపడి ఉన్నందున మంచి నాణ్యమైన విత్తనాలను రైతులకు సరఫరా చేయాలని కోరారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల దుకాణాదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను నిరుపేద వ్యవసాయ కూలీలకు ఇవ్వాలి

*మేళ్లచెరువు జూన్ 18 (ప్రభాతవార్త)*

మండల కేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం జరిగిన సిపిఎం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ మండలంలో ఉన్న ఫారెస్ట్, డీ ఫారెస్ట్ ప్రభుత్వ భూములను నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు ప్రతి కుటుంబానికి ఎకరం చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయాభివృద్ధి కోసం విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రాయితీలపై రైతులకు సరఫరా చేయాలని కోరారు. మండల అధికారులకు వినతిప త్రాలు అందజేశారు. ఈ సమావేశంలో వెంకటరెడ్డి, శంభిరెడ్డి, అశోక్, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, కోటిరెడ్డితోపాటు అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, నిరుపేద వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు జూన్ 18 (ప్రభాతవార్త)*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, వివిధ రకాల పుష్పమాలలతో అలంకరణ, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, పారాయణములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజుకుమార్, సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవాలయ వార్షికోత్సవం

## వైభవంగా దేవతామూర్తుల కళ్యాణం భక్తులకు మహాన్నదాన కార్యక్రమం

***పెన్‌పహాడ్,18జూన్,ప్రభాతవార్త :***

మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో గత సంవత్సరం నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర దుర్గ,మహేశ్వర దేవాలయం నిర్మాణం జరిగి మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ,మొదటి వార్షికోత్సవాన్ని మంగళవారం ఆలయ కమిటి నిర్వాహకులు , భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు ఇరువంటి హరిప్రసాద్ వేద మంత్రముల మధ్య దేవాలయ నిర్మాణ కర్త బిట్టు నాగేశ్వర్‌రావు,స్వాతి దంపతులతో పాటు మరికొందరు మరికొందరు గ్రామానికి చెందిన దంపతులు పీటలపై కూర్చుని దేవతామూర్తులకు ఎ , శ్రీ సీతారామ, శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా ,భక్తులకు కన్నుల పండుగగా జరిపించారు.అనంతరం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు.దేవాలయం మొదటి వార్షికోత్సవం సందర్భంగా గ్రామానికి విచ్చేసిన బందుమిత్రులు, ఆడపడుచుల రాకతో గ్రామంలో పండుగ



వాతావరణం నెలకొన్నది.అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులతో ఆలయ ప్రాంగణం పోటెత్తింది.గ్రామ పరిసర ప్రాంతాలలో ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో మైక్ సౌండ్‌లను ఏర్పాటు చేసి ఈ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ పీటలపై కూర్చున్న దంపతులు,భక్త మండలి, భజనపరులు,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

# గ్రామీణ వికాస్ బ్యాంక్ మిత్ర కేంద్రాలను సందర్శించిన

***పెన్‌పహాడ్,18జూన్,ప్రభాతవార్త :***

మండల పరిధిలో పెన్‌పహాడ్ ,మాచారం గ్రామాల్లో నాబార్డ్ డిస్టిక్ డెవలప్‌మెంట్ మేనేజర్ ఎన్.సత్యనారాయణ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ కె.జగదీష్‌ల ఆధ్వర్యంలో గ్రామీణ వికాస్ బ్యాంక్ మిత్ర కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా డిడిఎం సత్యనారాయణ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ 50సంవత్సరాలలోపు వయసుగల ప్రతి స్త్రీ,పురుషులు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పిఎంజెజెబివై 436,పిఎంఎస్‌బివై 20 రూపాయల జీవిత భీమాలను గ్రామీణ వికాస్ బ్యాంక్ మిత్ర కేంద్రంలోకానీ, గ్రామీణ వికాస్ బ్యాంకులోగాని చేయించుకొని ఉండాలని జీవిత భీమాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎన్.సత్యనారాయణ (నాబార్డు),డి.ఎలిషా జిటిఐడిఎస్ ఏరియా మేనేజర్,



ఎలిషా, బ్యాంకు మిత్రాలు ఒగ్గు సుధా,నకిరేకంటి రజిత,బ్యాంకు ఖాతాదారులు ,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత

***తుంగతుర్తి, జూన్ 17 ప్రభాతవార్త:***




పీహెచ్‌సీ రావులపల్లి పరిధిలో జూన్ 20వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులకు, అంగన్‌వాడీ టీచర్లకు ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం తుంగతుర్తి మండల కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో నేడు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆరోగ్య విస్తరణ అధికారి సముద్రాల సురేందర్, మండల విద్య అధికారి బోయిని లింగయ్య మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు ఆల్బెండజోల్ మాత్ర 400ఎంజీని మాత్ర విద్యార్థులకు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమం నిర్వహించడానికి ప్రదేశం పరిశుభ్రంగా ఉంచి తాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. నులిపురుగుల వలన శరీరంలో రక్తహీనత, ఆలసట, పిల్లల పెరుగదల లేకపోవడం వంటి లాంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ సైదమ్మ, జానకమ్మ, హెల్త్ అసిస్టెంట్స్, గాజుల సోమన్న, నరసింహాచారి, విజయ్ కుమార్, భూమిక, మౌనిక, సరిత, ఏఎన్‌ఎంలు రజిత, స్వాతి, భారతి, శైలజ, జయమ్మ, రూప, కమల, నాగమణి, ఆఫ్రీన్, మని ఉమ, లీల, రమ వివిధ గ్రామాల ఉపాధ్యాయులు అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి వార్షికోత్సవం

***మోతె,18జూన్,ప్రభాతవార్త :***



మండల పరిధిలోని రావికుంట తండా గ్రామంలో మంగళవారం బొడ్రాయి వార్షికోత్సవాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని బొడ్రాయివద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్యగౌడ్,అశోక్‌రెడ్డి, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## గో మాంసం పట్టుకున్న బీజేపీ శ్రేణులు

***కారేపలి, జూన్ 18, ప్రభాతవార్త :***

వివిధ ప్రాంతాలకు గోవు మాంసం తీసుకొని రవాణా చేస్తున్న ఇరువురిని బీజేపీ శ్రేణులు పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించిన సంఘటన మంగళవారం సింగరేణి మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి బీజేపీ శ్రేణులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గాదెపాడు గ్రామంలో గో వధ జరిగిందని సమాచారం రావడంతో గ్రామానికి చెందిన బీజేపీ శ్రేణులు అక్కడికి వెళ్ళడంతో సదరు వ్యక్తి మాంసాన్ని బస్తాలో వేసుకొని ద్విచక్ర వాహనంపై వెళుతున్నట్లు సమాచారం అందింది

## తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుగా వల్లపు దాసు నాగయ్య

***వేములపల్లి ప్రభాతవార్త:***



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వేములపల్లి మండల అధ్యక్షులుగా వల్లపుదాస్ నాగయ్యను ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆదేశాల మార్పు మంగళవారం మండల నూతన కమిటీ ఎన ్నకు న్నారు. ఈ సందర్భంగా నాగయ్య మాట ్లాడుతూ.. ఎమా ్మర్పీ ఎస్ మం డల అధ్యక్షులుగా తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ జాతి సమస్యల పరిష్కారం జాతి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించి జూలై 7 నాటికి 30 ఏళ్ల పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మాదిగ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ అధ్యక్షతన జూలై 7న నిర్వహించే ఛలో వరంగల్ మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బక్రం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరుగు శ్రీశైలం, మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి మచ్చ ఏడుకొండలు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

***మోతె,18జూన్,ప్రభాతవార్త :***



మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన మండల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కా మాదంలో మరణ ించ ారు.వ ంగళవారం అంత్యక్రియలు ని ర్వ హి ంచగా,కూతురు తలకొరివి పెట్టింది.కూతురు తలకొరివి పెడుతుండగా, ఆ చిన్నారిని చూసి బంధువులు,కుటుంబ సభ్యు లు,గ్ర ామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు.దీంతో గ్రామంలో విషాదం నెలకొంది.సంతాపం తెలిప నవారిలో మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్,ఒగ్గు సైదులు,గట్టు శ్రీను,నార్ల రంగయ్య,అంజి ,గ్రామశాఖ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ నాయుడు,సత్తిరెడ్డి, కోటి,ముంత నరేష్, సతీష్,నాగలింగం, వాసంశెట్టి శీను,నవీల నరేష్, రంగయ్య,సుంకరి నరేష్,వీర ప్రసాద్,సారంగి శ్రీనివాస్ నాయుడు,వాసంశెట్టి బాబు,తమరబోయిన భరత్,తదితరులు ఉన్నారు.

# వెంకటేష్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

***నూతనకల్,18జూన్,ప్రభాతవార్త :***



ఇరుగు వెంకటేష్ అలియాస్ ఏసు(22)మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజి సర్పంచ్ మంచు చక్రయ్య అ న్నా రు.మంగళవారం వెంకటేష్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ వెంకటేష్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరుపున సహాయ సహకారాలు అందిస్తామని, ఆర్థికపరంగా కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. కుటుంబానికి నివాళులు అర్పించినవారిలో ఆలయ కమిటి మాజి చైర్మన్ కనకట్టి నగేష్,దరిపెల్లి వీరన్న, అనంతుల శ్రీనివాస్, ఇరుగు కిరణ్, కాస శంకర్,మంచు నగేష్,ఏర్పుల మల్లేష్,తదితరులు ఉన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల ఎంపికకు సిద్ధం కావాలి

*జనగామ టౌన్, జూన్ 18 ప్రభాతవార్త :*

స్పోర్ట్స్ స్కూల్ నాల్గవ తరగతిలో ప్రవేశాలకొరకు విద్యార్థిని విద్యార్థులు ఎంపికకు సిద్ధం కావాలని జిల్లా యువజన క్రీడల అధికారి వెంకట్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ నాల్గవ తరగతిలో ప్రవేశాల కొరకు మండలస్థాయిలో ఈనెల 21వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఎంపిక కార్యక్రమం చేపట్టిందని మండలస్థాయిలో ఎంపికైన వారికి ఈనెల 29న జిల్లాస్థాయిలో ధర్మకంచలోని మినీస్టేడియంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్ ఎంపికకు విద్యార్థుల ఎత్తు, బరువు, 30మీటర్ల ఫ్లయింగ్‌స్టార్ట్, స్టాండింగ్ బోర్డ్‌జంప్, 800మీటర్ల రన్, 6/10మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్పుట్, వెర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటి టెస్ట్ వంటి అంశాలలో ఉత్తీర్ణులు అవ్వాలని తెలియచేశారు. స్పోర్ట్స్ స్కూల్‌లో చేరే విద్యార్థులు 2015, సెప్టెంబరు 1 వేతదీ నుంచి 2016, ఆగస్టు 31మధ్య జన్మించి ఉండాలన్నారు. సమర్పించాల్సిన ధ్రువీకరణ పత్రాలు ప్రస్తుతం చదువుతున్న స్కూల్ నుంచి స్టడీ సర్టిఫికేట్ తీసుకోవాలని, అదేవిధంగా డేట్‌ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం దిగిన 10పాస్‌ఫోటోలు, మూడవ తరగతి ప్రోగ్రెస్ కార్డు, ఆధార్‌కార్డు, కులధ్రువీకరణ పత్రం వంటి ధ్రువీకరణ పత్రములతో అర్హతగల విద్యార్థులు జిల్లాస్థాయిలో జరిగే ఎంపికకు ఈనెల 29వ తేదీన ఉదయం 8.30గంటలకు ధర్మకంచలోని మినీస్టేడియంలో హాజరు కావాల్సిందిగా కోరారు.

## వంగర పిహెచ్‌సిని తనిఖీ చేసిన ఢిల్లీ బృందం

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

మాజీ ప్రధాని పివి స్వగ్రామ పిహెచ్‌సిని ఢిల్లీ బృందం తనిఖీ చేశారు. మంగళ వారం ఢిల్లీ బృందం వంగర పిహె చ్‌సిలోని ఆసుపత్రి నిర్వ హణ భవనము చికిత్స పొందుతున్న వారికి సౌక ర్యాలు, క్షయ, ఎయిడ్స్, మలే రియా, షుగర్, బిపితో పాటు వివిధ రకాల గుర్తించి చికిత్స పొందిన వారి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ బృంద సభ్యులైన కిరణ్ రెడ్డి, వరుణ్ తేజ్, భవాని, జిల్లా వైద్యాధికారి సాంబశివరావు, జిల్లా అక్షయ వైద్యాధికారి నిమబిందు, వంగర వైద్యులు రెహమాన్, రుబీనా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో అష్టదళ పాదపద్మారాధన పూజ

*చిల్పూర్, జూన్ 18 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం పురస్కరించుకుని శ్రీ స్వామివారికి అష్టదళ పాదపద్మారాధన పూజ, బంగారు పుష్పాలతో అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మిప్రసన్న, కమిటీచైర్మన్ మామిడాల యాదవరెడ్డి, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, రమేష్, వీరన్న, రాజశేఖర్, విశాల్, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సెలూన్లకు 250యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలి

*జనగామ టౌన్, జూన్ 18 ప్రభాతవార్త :*

సెలూన్లకు గత ప్రభుత్వం ఇచ్చిన 250యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు జరుగుతున్న షాపులకు అదేవిధంగా కొనసాగించాలని జనగామ జిల్లా నాయిబ్రాహ్మణసంఘం నాయకులు కోరారు. జనగామ జిల్లా నాయీబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో మంగళవారం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి నాయిబ్రాహ్మణుల సమస్యలపై పలు విజ్ఞాపనలు చేయడం జరిగింది. ఇందులో భాగంగా సెలూన్లకు గత ప్రభుత్వం ఇచ్చిన 250యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు జరుగుతున్న షాపులకు బిల్లులు కట్టాలని ఒత్తిడిచేస్తూ కరెంటు కట్ చేస్తున్నారని, ఇటువంటి ఇబ్బందులు కలుగ చేయవద్దని కోరారు. అలాగే నాయిబ్రాహ్మణ ఫెడరేషన్ కార్పోరేషన్‌గా ఏర్పాటు చేసి పాలకమండలి నియమించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయిబ్రామ్మణులకు తగిన వాటా కల్పించాలని, సొసైటీలకు ఎన్నికలు జరిపి రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా కోశాధికారి అరిగెల శ్రీరాం, సలహాదారు లక్ష్మినారాయణ, ప్రభాకర్, జిల్లా నాయకులు జూలూరి వేణు, హరినాథ్, కిష్టయ్య, శ్రీనివాస్, బాలరాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అర్థశాస్త్ర విభాగంలో చంద్రశేఖర్‌కు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 18 ప్రభాతవార్త :*



కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగం పరిశోధకుడు పబ్బు చంద్రశేఖర్‌కు యూనివర్శిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి డాక్టరేట్‌ను ప్రకటించారు. డాక్టర్ పబ్బు చంద్రశేఖర్ "ఆన్ అప్రైజల్ ఆఫ్ కో-ఆపరేటివ్స్ విస్ ఏ విస్ రూరల్ డెవలప్మెంట్ ఎ స్టడీ ఇన్ సెలెక్ట్ డిస్ట్రిక్ట్స్ ఆఫ్ తెలంగాణ" అనే సిద్ధాంత గ్రంథాన్ని అర్థశాస్త్ర విశ్రాంత ఆచార్యులు శాతవాహన యూనివర్శిటీ మాజీ ఉపకులపతి ఆచార్య మహ్మద్ ఇక్బాల్ అలీ పర్యవేక్షణలో పూర్తిచేశారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం శనిగరం గ్రామానికిచెందిన డాక్టర్ చంద్రశేఖర్ ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. డాక్టర్ చంద్రశేఖర్‌ను పలువురు అధ్యాపకులు విద్యార్థులు పరిశోధకులు అభినందించారు.

## ఓపీఆర్ఎస్ కౌంటర్ నిర్వాహణకు ధరఖాస్తుల ఆహ్వానం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 18 :*

మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో సురక్షాబస్టాండ్ నందు గల ఓపీఆర్ఎస్ కౌంటర్ నిర్వహించుటకు ఔత్సాహికుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ స్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సొంత ఖర్చులతో మ్యాన్‌పవర్, కంప్యూటర్, ప్రింటర్స్, స్టేషనరీతో 24/7 కౌంటర్ నిర్వహించాలని, కౌంటర్ రెంట్ కమిటీ పిలిచిన రోజు కోట్ చేయాలని, ఎవరైతే ఎక్కువ రెంట్ కోట్ చేస్తారో వారికే కౌంటర్ కేటాయించడం జరుగుతుందన్నారు. టికెట్ల అమ్మకంపై ఏటీబీ ఏజెంట్ కమిషన్‌ను వర్తింపజేయడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 24లోగా ధరఖాస్తులను డిపో మేనేజర్ కార్యాలయం నందు అందజేయాలని ఆయన తెలిపారు.

## ప్రతి దరఖాస్తుకు విచారణ తర్వాతే సర్టిఫికెట్లు

*పినపాక, జూన్ 18, ప్రభాతవార్త*

కుల ధ్రువీకరణ పత్రాల జాప్యంలో తనపై వస్తున్న ఆరోపణలను మండల తహసీల్దార్ సూర్యనారాయణ ఖండించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ క్రిస్టియన్ మతంలో ఉంటూ చర్చీలకు వెళ్లే వారిని గుర్తించి ఎస్సీ సర్టిఫికెట్లు కాకుండా బిసి-సి సర్టిఫికెట్టు మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామంలో నుంచి చర్చికి వెళ్లే వారి లిస్టు ముందుస్తు తీసుకున్నామని ఆయన తెలిపారు. సంబంధిత రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌లు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసిన అనంతరమే సర్టిఫికెట్లను జారీ చేస్తున్నామని తెలిపారు. విచారణ చేసే నేపథ్యంలో కొంచెం ఆలస్యం అవుతుందేతప్ప నిర్ణీత గడువులోగానే సర్టిఫికెట్లు అందిస్తున్నామని తెలిపారు. తనపై వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు తెలిపారు. క్రిస్టియన్ మతంలో కొనసాగుతున్న వారికి ఎస్‌సి సర్టిఫికెట్లు ఇవ్వడం కుదరదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారికి బిసి-సి సర్టిఫికెట్లు అందిస్తున్నట్టుగా తెలిపారు.

## దానధర్మట్రస్ట్ ఆహారప్యాకెట్లు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 18 :*



మణుగూరు దానధర్మట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం అశ్వాపురం మండలం కుమ్మరిగూడెంలోని వలస ఆదివాసీ గ్రామస్తులకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌చైర్మన్ గంటా రాధ, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు కాపాడాలి

*పాలకుర్తి, జూన్ 18 ప్రభాతవార్త :*




పాలకుర్తి మండలకేంద్రంలో రాజ్యాంగం బాలలకు కల్పించిన హక్కులు కాపాడాలని బాలల హక్కుల సంరక్షణ సంస్థ వ్యవస్థాపకులు ఎడవెల్లి సోము పాలకుర్తి ఎస్ఐ ప్రసన్నకుమార్‌కు వినతిపత్రం అందచేశారు. సుల్తానాబాద్‌లో జరిగిన సంఘటనను గుర్తుచేస్తూ మండలంలో ఇటుకబట్టీలలో బాలికలకు ఎలాంటి రక్షణ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. 18లోపు బాలబాలికలకు రక్షణ కల్పించాలని ఈసందర్భంగా కోరారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

*రఘునాథపల్లి, జూన్ 18 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలకేంద్రంలోని 132కెవి సబ్‌స్టేషన్‌లో నేడు(బుధవారం) జరుగు అత్యవసర మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జనగామ డివిజన్ ఇంజనీర్ ఆపరేషన్ లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మండలకేంద్రంలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రఘునాథపల్లి, కంచనపల్లి, గబ్బెట, కోమల్ల, నిడిగొండ, అశ్వరావుపల్లి, ఖిలాషాపురం, కుందారం, వడిచర్ల సబ్‌స్టేషన్‌లకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సివిల్ సర్వీసు-2025 పోటీపరీక్షకు లాంగ్‌టర్మ్ ఉచిత శిక్షణ

*జనగామ టౌన్, జూన్ 18 ప్రభాతవార్త :*

సివిల్ సర్వీసు-2025సంవత్సరంలో పరీక్ష వ్రాసే అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిల్ హన్మకొండ జిల్లా ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.పి.వి.ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నట్లు జనగామ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి బి.రవీందర్ తెలియచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లా/ హన్మకొండ జిల్లా కు చెందిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా చేసుకోవాలని కోరారు. డిగ్రీ పాసై శిక్షణ పొందగోరు అభ్యర్తులు జూలై 3వ తేదీలోగా తమపేర్లను వెబ్‌సైట్ లో నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 040-24071178ద్వారా సంప్రదించాలని కోరారు.

## ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాస్తున్న ఇద్దరు విద్యార్థులపై కేసునమోదు

*జనగామ టౌన్, జూన్ 18 ప్రభాతవార్త :*

ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాస్తున్న ఇద్దరు విద్యార్థులపై కళాశాల ప్రిన్సిపల్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలో నెలకొంది. సంఘటనకు సంబంధించిన ఎస్ఐ సృజన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మంగళవారం జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓపెన్ డిగ్రీ మొదటి సంవత్సరం బీకాం ఇంగ్లీష్ పరీక్ష ఒకరికి బదులు మరొకరు అలా ఇద్దరు విద్యార్థులు మాల్ ప్రాక్టిస్ చేయడం జరిగిందని తెలిపారు. కొప్పుల సంధ్య బదులుగా వెలిశాల మమత, ఎండి విజయ్ బదులుగా ఎస్.రవికుమార్ పరీక్ష రాస్తు పట్టుబడడం జరిగిందన్నారు. వీరి అందరిది భువనగిరి మండలం అని, కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య చేసిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేయడం జరిగిందన్నారు.

# నేడు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ పర్యటన

**ఐటిఐ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన**

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేయనున్న మంత్రి**

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 18 ప్రభాతవార్త :** నేడు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా మధ్యాహ్నం 12 గం.లకు పట్టణ పరిధిలోని ఫణిగిరి రామస్వామి గట్టు వద్ద రూ.40 కోట్లతో నూతనంగా మంజూరైన ఐటిఐ కళాశాల భవన నిరా ్మణ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం నియోజకవర్గంలోని దొండపాడులో 1.15 గం.లకు రూ.20 కోట్లతో



మంజూరైన ఎన్‌హెచ్ -9 కొత్త డబుల్ రోడ్డు నిర్మాణ విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తారు. అలాగే నూతనంగా ప్రతిపాదించిన 2వ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం విషయంలో స్థానిక రైతులతో చర్చ కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 2.30ని.లకు మండలంలోని లింగగిరి వద్ద హుజూర్‌నగర్ -యాతవాకిళ్ల రహదారి డబుల్ రోడ్డు నిర్మాణం, విస్తరణ పనుల కు శంకుస్థాపన చేయనున్నారు. ఆ తర్వాత సాయంత్రం 4గం.లకు నియోజకవర్గంలోని చిల్లేపల్లిలో రూ.20 కోట్లతో నిర్మించనున్న చిల్లేపల్లి- సోమారం నూతన డబుల్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత ఆయన కోదాడ నియోజకవర్గ పరిధిలోని చిలుకూరు-జెర్రిపోతుల గూడెం డబుల్ రోడ్డు విస్తరణ పనులకు శంకుసా ్థపన చేస్తారు. అలాగే గణపవరంలో రూ.10 కోట్లతో నిర్మించనున్న కీతవారిగూడెం- మునగాల రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తారు.

## నూతన జిల్లా కలెక్టర్‌ను కలిసిన సీపీఐ నేతలు



**నల్గొండ అర్బన్, ప్రభాతవార్త :** నల్గొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సి.నారాయణరెడ్డిని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం నేతృత్వంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్‌రెడ్డి, లోడంగి శ్రవణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు బొల్లగూరి నర్సింహ, టీ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భారీ ఈదురు గాలులతో నేలకొరిగిన 150 ఏళ్ల రావి చెట్టు

**వేర్లతో సహా పడిపోవడంతో ఇల్లు ధ్వంసం**

**విరిగిపోయిన విద్యుత్ స్థంభాలు**

**రాకపోకలకు అంతరాయం**



**చింతలపాలెం జూన్ 18 ప్రభాతవార్త :** 150 సంవత్సరాల నాటి మహా వృక్షం రావి చెట్టు మంగళవారం వీచిన భారీ ఈదురు గాలులతో వేర్లతో సహా నేలకొరిగింది. దీంతో గ్రామస్తులు ఒక ౣసారిగా ఉలిక్కి పడ్డారు. అందుకు కారణం ఈ చెట్టు గ్రామం నడిబొడ్డున ఉంటుంది. దీంతో కరెంట్ స్థంభాలు విరిగిపోయి, తీగలు తెగిపడ్డాయి. గంధం రమనమ్మ, తునికిపాటి రవి ఇండ్ల మీద ఈ చెట్టు విరిగిపడటంతో కొంత మేర ఇండ్లు ధ్వంసం అయ్యాయి. చెట్టు విరిగి పడటం ఆశ్చర్యం కాగా చెట్టు పడిన ఇండ్లు, ఆ ఇండ్లలో ఉన్నవారి కి ఏమైందో అని గ్రామ ప్రజలు గుంపులు గుంపులుగా వెళ్లారు. కొంతమేర ఇండ్లు ధ్వంసం కాగా ఎవరికీ ఏమీ అవ్వకపోవడంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. నష్టపోయిన వారికి ప్రభుత్వం సహాయం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. అంతేగాకుండా మండలవ్యాప్తంగా కురిసిన భారీ ఈదురు గాలులతో కురిసిన వర్షానికి వాగులు, వంకలు నిండి





రోడ్ల మీదకు పొంగిపొర్లాయి. వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. ఈదురు గాలులతో కురిసిన వర్షానికి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆసి ్త నష్టం వాటిల్లింది.

## నల్లగొండ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శరత్ చంద్ర పవార్



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ జూన్ 18:** నల్లగొండ జిల్లా నూతన ఎస్పీగా శరత్ చంద్ర పవార్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎస్పీగా పనిచేసిన చందనా దీప్తి సికింద్రాబాద్ రైల్వే ఎస్పీగా బదిలీ కాగా ఆమె స్థానంలో 2016 బ్యాచ్‌కు చెందిన శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం బాధ్యతలు స్వీకరించిన ఎస్పీకి అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్‌బీ డిఎస్పి రమేష్, నల్లగొండ డీఎస్పీ శివారం రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డిఎస్పి గిరిబాబు, ఏఆర్ డియస్పి శ్రీనివాస్, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, డిపిఓ సిబ్బంది ఎస్పీకి స్వాగతం పలికారు.



# ప్రజల అన్ని రకాల సమస్యలను తీర్చేందుకు ముందు ఉందాం

**వచ్చే సోమవారం నుండి జిల్లాస్థాయిలో నిర్వహించినట్లుగానే మండల స్థాయిలో ప్రజావాణి**

**మండల స్థాయిలో పాలనను పటిష్టం చేద్దాం**

**జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**







**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ జూన్ 18:** ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, సిబ్బంది అందరూ కలిసి ఒక బృందంగా పనిచేద్దామని నూతన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో సమావేశం అయ్యారు. రెవెన్యూ అంశాలతో పాటు, ప్రజలకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు చొరవ చూపించాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో వారికి నమ్మకాన్ని, భరోసాను కల్పించాల్సి న అవసరం ఉందని అన్నారు. ప్రత్యేకించి పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులన్నింటిని రానున్న 15 రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. ఇందుకుగాను మండల స్థాయి నుంచి మొదలుకొని జిల్లాస్థాయి వరకు అధికారులు, సిబ్బంది ఒక బృందంగా పని చేద్దామని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించినట్లుగానే, ఇకపై మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుతుందని, వచ్చే సోమవారం నుండి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని, ఇందుకుగాను మండల స్థాయిలో అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రతి సోమవారం పూర్తిగా ప్రజలకు కేటాయించాలని, ప్రజావాణిలో రెవెన్యూ, సంక్షేమ, అభివృద్ధి, ఇతర అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైతే పంచాయతీ కార్యదర్శుల సేవలను తీసుకోవాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా పరిష్కారమయ్యే వాటిని వెంటనే పరిష్కరించడం, కాని వాటికి ఒక దారి చూపించడం చేయాలని, నల్గొండ జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం అద్భుతంగా జరిగేలా సహకరించాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని, ఎవరు గైర్హాజరు కాకూడదని అన్నారు. రెవెన్యూ అధికారులు ధరణి దరఖాస్తుల పరిష్కారంపై ముందుగా దృష్టి సారించాలని, ప్రత్యేకించి భూములకు సంబంధించి పొజిషన్‌లో ఉన్న రైతులు, టైటిల్ పరిశీలన, ప్రభుత్వ ప్రాధాన్యత, న్యాయ పరమైన వివాదాల వంటి అంశాలపై ఎక్కువగా దృష్టి సారించాలని, ఒకవేళ ఏదైనా దరఖాస్తు తిరస్కరించాల్సి వస్తే ఎందుకు తీరస్కరిస్తున్నామో స్పష్టంగా తెలియజేయాలని, ధరణికి సంబంధించిన రికార్డులు అన్నిటిని జాగ్రత్తగా నిర్వహించాలని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని ధరణి దరఖాస్తులను 15 రోజుల్లో పూర్తి చేయాల్సి ందిగా పునరుద్ఘాటించారు. భూముల సర్వేకి సంబంధించి సర్వేయర్లు జాగ్రత్తగా సర్వే పనులు నిర్వహించాలని, ఎక్కడ తప్పు చేయొద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ ఆర్డీవోలు రవి, ఈఐ శ్రీనివారావు, శ్రీరాములు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, అన్ని మండలాల తహసిల్దారులన, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతిలాల్, ఆయా విభాగల పర్యవేక్షకులు హాజరయ్యారు.